
# కర్నూలు | నంద్యాల

# వార్త

2 ఆగస్టు , 2022 | మంగళవారం | పేజీలు 4


## జాతీయ పతాక రూపశిల్పి.. పింగళి

- తెల్లదొరలను గడగడలాడించిన మువ్వన్నెల జెండా రూపకర్త..
- నేడు పింగళి వెంకయ్య 146వ జయంతి..



**కోసిగి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారి నుండి స్వతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన వారిలో పింగళి వెంకయ్య కూడా ప్రధాన పాత్ర పోషించిన వారిలో ప్రముఖుడు.. ఎందుకంటే స్వతంత్ర్యం కోసం భారత దేశానికి సంబందించి ఒక పతాకం అవసరమని గుర్తించి 1907వ సంవత్సరంలో భారతదేశానికి ఒక అస్తిత్వం, గుర్తింపు ఉండాలని ఒక పతాకాన్ని రూపొందించారు.. ఆయన అదే దీక్షగా తీసుకుని 1916లో భారతదేశానికి ఒక జాతీయ పతాకం అని ఇంగ్లీషులో గ్రంధాన్ని రచించారు.. ఆ దేశ భక్తుడే పింగళి వెంకయ్య..

చిన్న, చిన్న మార్పులతో పింగళి రూపొందించిన పతాకమే నేటి మన త్రివర్ణ పతాకం.. వెంకయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి, పరిపూర్ణమైన గాంధేయవాది, వ్యవసాయవేత్త, మువ్వన్నెల జెండా రూపకర్త, బహు భాషావేత్త, గ్రంథరచయిత, భూగర్భ శాస్త్రవేత్త కూడా.. వెంకయ్య కృష్ణజిల్లా భట్లపెనుమర్రు గ్రామంలో 1876, ఆగస్ట్ 2వ తేదిన జన్మించారు.. ఆయన తన తాత ఇంటిలో, అలాగే మచిలీపట్నంలో పాఠశాల విద్య పూర్తి చేసారు. ఆయనకు చిన్నప్పటి నుంచి ఉత్సాహం, ధైర్యసాహసాలు ఎక్కువ.. ఆయన తన 18వ ఏట, ముంబాయి వెళ్లి, సైన్యంలో చేరి, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్దంలో పాల్గొన్నారు.. అక్కడే అంత చిన్న వయస్సులో ఆయనకు గాంధీతో పరిచయం ఏర్పడింది.. తిరుగు ప్రయాణంలో అరేబియా ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా చూసి వచ్చారు.. యుద్దం నుంచి వచ్చాక ఆయన ఐదేళ్లపాటు ఉత్తర భారతదేశంలో రహస్య విప్లవోద్యమాల్లో పాల్గొన్నారు.. తరువాత మద్రాసులో ప్లేగు ఇన్స్‌పెక్టర్ శిక్షణ పూర్తి చేసి కొంతకాలం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారిలో ఉద్యోగం చేసి శ్రీలంక కొలంబోలో రాజకీయ ఆర్థిక శాస్త్రాల్లో సీనియర్ కేంబ్రిడ్జ్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.. ఆ తరువాత లాహోర్ డిఏవి కాలేజీలో సంస్కృతం, ఉర్దూ, జపనీస్ భాషల్లో పాండిత్యం సంపాదించారు.. ఆయనను స్నేహితులు సరదాగా జపాన్ వెంకయ్య అని పిలిచేవారు.. ఆయనకు అపారమైన జ్ఞానతృష్ణ ఉండేది..

## ఆర్జీల పరిష్కారానికి గట్టి చర్యలు

- స్పందలో 59 ఫిర్యాదులు అందాయి
- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, ఆగష్టు 1, ప్రభాతవార్త:** స్పందనకు వచ్చే సమస్యలపై తక్షణ పరిష్కారానికి గట్టి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు.స్పందనకు 59ఆర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతిసోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయనతో పాటు ఎఎస్పీఅడ్మిన్ రమణ, డిఎస్పీ రామాంజి నాయక్‌లున్నారు. ఈసందరర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిసోమవారం జిల్లా కార్యాలయంలో స్పందన కార్య క్రమాని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ముఖాముఖీ మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు సంబంధిత సర్కిల్ అధికారులతో మాట్లాడారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిస్కరించాలని అదేశాలు జారీచేశారు. ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి. గాజులపల్లెకు చెందిన లక్ష్మీదేవి నాభర్త 2020 సంవత్సరంలో చనిపోయారని ఆయన సంబంధించిన అస్తిని నాపిల్లలకు ఇవ్వమని అడగగా మా బావ శ్రీనివాసులు, మరిది సుంకన్నలు మద్యం సేవించి పిల్లలను తిట్టి కొట్టి బెదిరిస్తున్నారని ఎస్పీముందు వాపోయింది. పోలూరు గ్రామానికి జాఫర్‌బి అదే గ్రామానికి చెందిన తప్పెట చిలకన్న అనే వ్యక్తికి పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్‌ను బాడుగకు పంపాను పనులు చేయించుకున్న తరువాత బాడుగ డబ్బులు రూ.40 వేలు అయింది. ఐదు సంవత్సరాలు గడిచినా ఇవ్వకుండా అప్పుడు ఇప్పుడు ఇస్తామని దాటవేస్తున్నారని నాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. 2001లో లక్షరూపాయలు ఏ రాజేంద్ర అనే వ్యక్తికి బి అభిషేక్ చీటి వేశారు. చిట్టిపాట డబ్బులు అడగడానికి వెళ్లగా నన్నుకొట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.



# మహిళలకు అత్యంత ప్రాధాన్యత..

- సంక్షేమమే కాదు.. శాశ్వతమైన అభివృద్ధి - మంత్రి బుగ్గన
- టిడ్కో ఇళ్లతో ప్రభుత్వంకు రూ.11 వేల కోట్ల భారం - మంత్రి సురేష్ ప్రతినిధి
- మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగనన్న : మంత్రి గుమ్మనూరు
- కర్నూలు వైయస్సార్ జగనన్న నగర్‌లో టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రులు






**కల్లూరు ఆగష్టు,01,ప్రభాతవార్త :** సంక్షేమమే కాదు శాశ్వతమైన అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు.సోమవారం కర్నూలు నగర శివారులో జగన్నాథ గట్టు పై వైయస్సార్ జగనన్న నగర్‌లో రూ.729.92 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి కర్నూలు నగర మేయర్ బావై రామయ్య ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాఫీజ్ ఖాన్ డా.జె సుధాకర్ బాబు కంగాటి శ్రీదేవి వై సాయి ప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్‌రావు కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ్ ఏపి టిడ్కో చైర్మన్ జె.ప్రసన్న కుమార్ డిప్యూటి మేయర్ శిద్దారెడ్డి రేణుక చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి ఏపి టి డ్కో డైరెక్టర్‌లు రాఘవరావు నాగేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు అత్యంత ప్రాధన్యత ఇస్తున్నారన్నారు.ఓట్ల కోసం చివర్లో పథకాలు అమలు చేయడం కాకుండా మెదటి సంవత్సరం సండే ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా భావించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను 90శాతం అమలు చేశామని మంత్రి తెలిపారు.డబ్బులు పంచాం అంటున్నారని కానీ అది పంచడం కాదని..

## విచారించి న్యాయం చేస్తాం..

: స్పందన కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

**కర్నూలు ఆగస్టు 1, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న స్పందన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) ఆస్తిని పంచాలని అన్నదమ్ములు గొడవ పడుతున్నారని పరిష్కారం చూపాలని ఎమ్మిగనూరు మండలం , కోటేకల్లు గ్రామానికి చెందిన తెలుగు హనుమన్న ఫిర్యాదు చేశారు .2) నేను స్వయంగా కట్టుకున్న ఇంటిని ఉద్యోగస్తుడైన నా రెండో కుమారుడు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ, మిగతా నిరుద్యోగులైన కుమారులకు అన్యాయం చేస్తున్నాడని, న్యాయం చేయాలని కర్నూలు గణేశ్ నగర్ చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు .3) కర్నూలు కలెక్టరేట్ ఆఫీస్ లో బ్యాక్ లాగ్ కింద అటెండర్ పోస్టులను ఇప్పిస్తామని చెప్పి కల్లూరు చెందిన ఒక మహిళ మా కుమారులు , కుమార్తెలు, మాకు తెలిసిన వారి దగ్గర డబ్బులు తీసుకొని మోసం చేసిందని , డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని పెద్దపాడు గ్రామం, ఇందిరమ్మ కాలనీకి చెందిన ఈరమ్మ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటాద్రి పాల్గొన్నారు



## హార్ ఘర్ తిరంగ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొనండి

- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల విద్య, ఆగష్టు 1, ప్రభాతవార్త:** హార్ ఘర్ తిరంగ కార్యక్రమంలో ప్రజలు ప్రతిఒక్కరు వెబ్‌సైట్ నందు నమోదుచేసుకొని దేశస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. సోమవారం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా హార్ ఘర్ తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో లాగిన్ పిఎన్ ఏ ప్లాగ్‌లో ఎంటర్ అయి పేరు మరియు మొబైల్ నంబరు ఎంటర్ చేసి అల్ యువర్ ఆక్సిస్ నమోదుచేసి నెక్స్ బటర్ క్లిక్ చేయగానే కేంద్ర ప్రభుత్వ సాంస్కృతికశాఖ జారీచేసే ప్రశంస పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం తమ నివాసపు గృహం నుంచి జాతీయజెండాతో సెల్ఫిదిగి సంబంధిత పోటో అప్లోడ్‌చేసే భారతదేశ చిత్రపటంలో గుర్తింపుగా నమోదు అవుతుందన్నారు. హార్ ఘర్ తిరంగ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరు పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇ-శ్రమ్‌కార్డు అసంఘటిత రంగ కార్మికులు పొందాలి

**కర్నూలు,ఆగస్టు 1,ప్రభాతవార్త ప్రతినిధి :** అసంఘటిత రంగ కార్మికులు ఇ-శ్రమ్ కార్డును పొందాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ సి సాంబశివ తెలిపారు. సోమవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు. కార్మికులు ఏదైన ప్రమాదానికి గురైన ప్రభుత్వ సహాయం పొందాలంటే ఇ-శ్రమ్ కార్డు తప్పనిసరిగా అని ఆయన స్పష్టం చేశారు. 16నుండి 59ఏళ్ల మద్య వయసు ఉండి ఈఎస్ఐ,పిఎఫ్ లేని వాళ్లు ఈ కార్డు పొందడానికి అర్హులన్నారు. అంతేగాక 15వేలలోపు నెల జీతం ఉండాలన్నారు. కరోనాలాంటి



ప్యాండమిక్ పరిస్థితి దాపురించినప్పుడు ప్రభుత్వం నుండి అందే సహాయం నేరుగా ఇ-శ్రమ్ కార్డు ఉన్న లబ్దిదారుల ఖాతాలో జమ అవుతుందన్నారు. భవిష్యత్తులో ఏదైన ప్రకృతి పరమైన అరిష్టం వాటిల్లితే ఇ-శ్రమ్ డేటా బేస్ ద్వార లబ్దిదారుల జాబితా సిద్దం చేయడం జరుగుతుందని సాంబశివ పేర్కొన్నారు. ఇ-శ్రమ్ కార్డు కలిగిన వారికి ఏడాది పాటు రూ.2లక్షల ప్రమాదభీమా వర్తిస్తుందని అంతేకాక శాశ్వత అంగవైకల్యం ఉన్నా లేక ప్రమాదవశాత్తు మరణించినా రూ.2లక్షలు పరిహారం అందుతుందన్నారు. ఇ-శ్రమ్ కార్డు పొందడానికి భవన నిర్మాణ కార్మికులు, చిరువ్యాపారులు, అంగన్‌వాడి వర్కర్లు,వార్డు వాలంటరీలు అర్హులని తెలిపారు. స్థానికంగా ఉన్న మీసేవా కాని లేద సచివాలయంలో కానీ లేక స్మార్ట్ ఫోన్‌లో ఇ-శ్రమ్ యాప్ ద్వార కానీ ఎలాంటి రుసుము లేకుండ ఉచితంగా ఇ-శ్రమ్ కార్డును పొందవచ్చన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఉపద్రవం సంబవించినా భాదిత కార్మికులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందాలంటే ఇ-శ్రమ్ కార్డును బట్టి డేటా బేస్ జాబితా సిద్దం చేయడానికి వీలుంటుందని ఆయన తెలియజేశారు.

## లోపించిన పారిశుద్ధ్యం..

- పట్టించుకోని అధికారులు



**కౌతాళం, ఆగస్ట్01, ప్రభాతవార్త ;** మండలంలోని బాపురం, లింగాలదిన్నె, కాత్రికి, నదిచాగి గ్రామాల్లో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం లోపించింది. డ్రెయినేజీలు నిండిపోవడంతో రోడ్లపైకి నీరు పారుతున్నాయి. చెత్తాచెదారం, మురుగుతో రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో పందులు స్వైర్యవిహారం చేస్తున్నాయి. దోమల బెడదతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆధార్- ఓటర్ కార్డు అనుసంధానం చేసుకోండి

: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి - జిల్లా కలెక్టర్

**కర్నూలు ఆగస్టు 1, ప్రభాతవార్త :** స్వచ్ఛందంగా ఆధార్- ఓటర్ కార్డు కు అనుసంధానం జరిగేలా ఓటర్లను చైతన్యవంతులుగా చేయాలని కలెక్టర్ పొలిటికల్ లీడర్ లకు సూచించారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పొలిటికల్ లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఆధార్- ఓటర్ కార్డు కు అనుసంధానం జరిగేలా ఓటర్లను చైతన్యవంతులుగా చేయాలని పొలిటికల్ లీడర్ లకు సూచించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలనినఈ నేపథ్యంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు సహకరించాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో భాగం కావడానికి యువత కు మరిన్ని అవకాశాలు భారతదేశ ఎన్నికల కమిషన్ కల్పించడం జరిగిందనిన తెలిపారు ఇంతకు మునుపులా జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు వచ్చేంత వరకు వేచి ఉండవలసిన అవసరం లేదు. భారత ఎన్నికల సంఘం సిఫార్సులనుసరించి, న్యాయ మంత్రిత్వ శాఖ, మునుపటిలా ఒకే అర్హత తేదీన జనవరి 1 కి కాకుండా,నన నాలుగు అర్హత తేదీలను, అంటే జనవరి 1,ఏప్రిల్1, జూలై 1 మరియు అక్టోబర్ 1తేదీలకు యువకులు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకొనడానికి అర్హతగా వీలు కలిగేలా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించింది. ఆధార్ నెంబరును లింక్ చేయడానికి ఓటర్ల ఆధార్ వివరాలను కోరేందుకు, సవరించిన రిజిస్ట్రేషన్ ఫారంలలో సదుపాయం కల్పించబడింది. ఇప్పటికే ఓటర్లుగా నమోదైన వారి నుండి ఆధార్ సంఖ్యను



సేకరించేందుకు కొత్త ఫారం 6-ః కూడా ప్రవేశపెట్టబడినది.న అయితే, ఒక వ్యక్తి ఆధార్ నెంబరు ను సమర్పించలేదు లేదా తెలియజేయలేదనే కారణంతో ఓటరు జాబితాలో పేరు నమోదుకు ఏ దరఖాస్తు తిరస్కరించబడదు మరియు ఓటరు జాబితాలోని పేర్లు తొలగించబడవు. అని కలెక్టర్ అన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో సోమవారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారయణ,ముఖ్యకార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ మరియు దేవదాయశాఖ కమీషనర్ హరిజవహర్‌లాల్ ప్రముఖులు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వారు శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఈఓ ఎస్.లవన్న,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.


## బారీ వర్షం ..



**కొలిమిగుండ్ల, ఆగష్టు 1, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని 5గ్రామాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండలం లోని అంకిరెడ్డిపల్లె, బందార్లపల్లె, తుమ్మలపెంట, కనకాద్రిపల్లె, మధనంతపురం గ్రామాల్లో సుమారు గంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామ పరిసరాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. కాగా మండ లంలో కేవలం ఐదు గ్రామాల్లోనే వర్షం కురవడం మిగిలిన గ్రామాల ప్రజలను నిరాశకు గురి చేసింది.

## మంత్రుల దృష్టికి డోన్ సమస్యలు..

: మున్సిపల్‌శాఖ మంత్రిని కలిసిన చైర్మన్
: బుగ్గన, ఆదిమూలపు దృష్టికి సమస్యలు



**డోన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** డోన్ మున్సిపాల్టీ ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకై ఆశాఖామంత్రి ఆదిమూలపు సురేష్‌ను డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సోమవారం కర్నూలు నగరంలో కలిసారు. మంత్రి ఆదిమూలపు సురేష్‌తోపాటు, ఆర్థిఖ శాఖామంత్రి బుగ్గన రాజారెడ్డిలను కర్నూలులోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో కలిసి పలు సమస్యల నివేదికను పరిష్కరించేందుకై మంత్రులకు చైర్మన్ రాజేష్ సమర్పించారు. కరోనా కాలంలో అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న ఉద్యోగుల రెగ్యులరైజ్ విషయంలో ప్రధానంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు అనేక సమస్యలు డోన్ మున్సిపల్ శాఖ పరిదిలో వున్నాయని వాటిపైకూడా ప్రస్తావిస్తూ పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ సమస్యల నివేదికను మంత్రి బుగ్గనతో కలిసి మంత్రి ఆదిమూలపు సురేష్‌కు రాజేష్ అందజేసారు.

## ఆరాధనోత్సవాల్లో భక్తులకు.. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- భక్తులు అధిక సంఖ్యలో తరలిరండి
- పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు

**మంత్రాలయం, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఈ నెల 10వ తారీఖు నుండి 16వ తారీఖు వరకు శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ ఆరాధనోత్సవాల్లో పాల్గొనే భక్తులకు శ్రీమఠం ఆధ్వర్యంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 10న ధ్వజారోహనంతో ఈ ఆరాధన వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. అదేరోజున లక్ష్మిపూజ, ధనపూజ, ధాన్యపూజ, అశ్వపూజ తదితర పూజలు నిర్వహిస్తామన్నారు.11న శాఖోత్సవం,రజత మంటపోత్సవం, 12న పూర్వారాధన వేడుకలు జరుగుతాయన్నారు.13న మధ్యారాధన వేడుకల్లో భాగంగా టిటిడి పట్టువస్త్రాల సమర్పణ, 14న ఉత్తరారాధన వేడుకలు నిర్వహిస్తామన్నారు.15న సుజ్ఞానేంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు జరుగుతాయన్నారు.16న సర్వ సమర్పణ సేవ నిర్వహించడంతో ఈ వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాస రావు, వెంకటేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం..

- ఆస్పరిలో ఉద్రిక్తత పరిస్థితులు

**ఆస్పరి, ఆగస్టు 1,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన మండల కేంద్రమైన ఆస్పరిలో ఆదివారం అర్థరాత్రి చోటుచేసుకుంది. దుండగుల దాడిలో అంబేద్కర్ విగ్రహం చేయి,ముఖము పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ఘటనతో ఆస్పరిలో పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారినప్పటికీ సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకోవడంతో పరిస్థితి వెంటనే అదుపులోకి వచ్చింది. సోమవారం ఉదయం ఆదోని డిఎస్పి వినోద్‌కుమార్, ఆలూరు సిఐ



ఈశ్వరయ్య, ఎస్ఐ వరప్రసాద్‌లు సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించారు. ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని ఆ చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించారు. ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ వెంటనే విచారణ చేపట్టి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అధిక సంఖ్యలో దళిత నేతలు, ప్రజా ప్రతినిధులు,దళిత,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. రాజ్యాంగ నిర్మాతకు ఘోర అవమానం జరిగిందని దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రోడ్డెక్కారు. దళిత యువకులు జైభీమ్ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. విగ్రహ ధ్వంసం ఘటనతో పట్టణంలో అలజడి రేగింది. పోలీసు, రెవెన్యూ అధికారులు అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుని ఆందోళనకారులను శాంతింపచేశారు.

# పంచాయితీల్లో డిజిటల్ కీ

మొదటి పేజీ తరువాయి

అవినీతికి తావు లేని విధంగా సర్పంచులు, ఉపసర్పంచులకు డిజిటల్ కీ సంతకాలకు చర్యలు తీసుకుంది. దేశాభివృద్ధికి గ్రామాల అభివృద్దే పట్టుకొమ్మలు..ఆయా గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్, ఉపసర్పంచుల పాత్ర కీలకం.. ఈ పదవులను సొంతం చేసుకున్న వారు గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేయడం ఉత్తమం.. అవినీతికి ఆస్కారం లేకుండా సరిగా పనిచేస్తేనే పల్లెలు అభివృద్ధిబాట పడుతాయి. ఇప్పటికే పంచాయితీల ద్వారా అందించే సేవలను ఆన్‌లైన్ వైపు మళ్లించగా ప్రస్తుతం మరో సంస్కరణకు ప్రభుత్వం సిద్ధమైంది. పంచాయితీల్లో నిధులు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు సర్పంచ్, ఉపసర్పంచులకు డిజిటల్ కీ ల ద్వారా లావాదేవీలను జరిపేలా కేంద్రం ఉత్వర్వులు జారీ చేయగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయితీలకు వచ్చే నిధులు పక్కదారి పట్టకుండా లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు తాజాగా ఈ డిజిటల్ సంతకాల కీ అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అన్ని రకాల ఆర్థిక సంఘం నిధులు వినియోగం, బిల్లులు చెల్లింపునకు సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ సంతకం చేసేందుకు గత నెల 27న పంచాయితీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధార్, పాన్ కార్డుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ డిజిటల్ కీలను అందిస్తున్నారు. అదే విధంగా గ్రామ పంచాయితీల్లో తెరిచిన గ్రామపంచాయితీ అకౌంట్ వివరాలను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (పిఎఫ్ఎంఎస్) పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 వ ఆర్థిక సంఘం నిధులు జమకావడం మొదలయ్యింది. డిజిటల్ విధానం వల్ల సర్పంచులకు అకౌంట్ ఫ్రీజింగ్ బాధలు తప్పనున్నాయి. ప్రతి నెల నిధులు జమైనట్లు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయితీ కార్యదర్శులకు సమాచారం అందుతుంది. పనులు చేసిన తర్వాత కేంద్రమే నేరుగా నిధులు ఇవ్వాలని నిర్ణయించడంతో సర్పంచుల్లో హర్షం వ్యక్తమవుతోంది. చేపట్టిన అభివృద్ధి పనులను రికార్డు చేసిన తర్వాత వాటి బిల్లులకు సంబంధించిన చెక్కులను అందించే అవకాశం పంచాయితీ కార్యదర్శులకు అప్పగించారు. ఆన్‌లైన్‌లో చెక్కు జారీ అయిన తర్వాత సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ కీతో సంతకాలు చేసి ఒకే చేస్తారు. దీంతో బిల్లు చెల్లింపు సులభతరమవుతుంది. డిజిటల్ కీ కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఏ నిధులనైనా డిజిటల్ కీ సంతకాల ద్వారానే విత్‌డ్రా చేయాల్సి ఉంటుంది. ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు గ్రామపంచాయితీలకు అందుతున్నాయి. ఈ నిధుల వ్యయానికి గతంలో సర్పంచులు, ఉపసర్పంచులకు ఉమ్మడి చెక్‌పవర్ విధానం అమలులో ఉంది. దీంతో పలుచోట్ల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు డిజిటల్ కీ విధానం అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే ఈ విధానం రెవెన్యూ శాఖలో కొనసాగుతోంది. పంచాయితీల్లో సైతం దీన్ని కొనసాగించేందుకు రెండేళ్ల క్రితమే నిర్ణయించినా కోవిడ్‌తో పాటు పలు ఇతర సమస్యల కారణంగా జాప్యం జరుగుతూ వచ్చిచంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను అమల్లోకి తేవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

**ఉమ్మడి జిల్లాలో డిజిటల్ కీ అమలు...:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1211 గ్రామ పంచాయితీలున్నాయి.ఇందులో కరీంనగర్ జిల్లాలో 313, జగిత్యాలలో 380, పెద్దపల్లిలో 263,రాజన్నసిరిసిల్ల జిల్లాలో 255 గ్రామ పంచాయితీలున్నాయి. అన్ని గ్రామ పంచాయితీల నుంచి సర్పంచులు, ఉపసర్పంచుల సంతకాల సేకరించి డిజిటల్ కీ తయారు చేసి సర్పంచులు, ఉపసర్పంచులకు అందిస్తున్నారు. ఇది పూర్తవగానే దీనిని అమలు చేయనున్నారు.సర్పంచులు,ఉపసర్పంచులందరికీ డిజిటల్ కీ ఇవ్వడం పూర్తికాగానే ఇప్పటివరకు ఉపయోగించిన ఖాతాలన్నీ డిజిటల్ విధానంలోకి మ్యాపింగ్ చేస్తారు. ఈ డిజిటల్ కీ తయారీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులతో పాటు వివిధ పన్నుల రూపంలో పంచాయితీలకు ప్రతి నెల ఆదాయం సమకూరుతుంది. గతంలో ఆదాయ, వ్యయాల లెక్కలు అంతంత మాత్రంగానే చూపేవారు. నిధుల వివరాలు ఎవరికీ తెలిసే అవకాశం కూడా ఉండేది కాదు.. ప్రస్తుతం అన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండడంతో పాటు కొత్తగా డిజిటల్‌కీ అందుబాటులోకి తెస్తుండడంతో దుర్వినియోగానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంది. గతంలో నిధుల వినియోగంలో ఏమైనా అక్రమాలు జరిగితే సంతకాలు ఫోర్జరీ చేశారని ఆరోపిస్తూ పాలకులు తప్పించుకునేవారు. కొన్ని చోట్ల పంచాయతీల తీర్మాణం లేకుండానే నిధులు దుర్వినియోగం చేయడంతో ఆయా గ్రామ పంచాయితీల్లో సర్పంచులు సస్పెండ్‌కు గురికావడం, విచారణను ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురయ్యేవి. ఈ విషయంలో పరోక్షంగా గ్రామ పంచాయితీ కార్యదర్శులు కూడా వారికి సహకరించేవారు.ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా పోయింది.నిధుల దుర్వినియోగానికి చెక్ పడింది. వంద రూపాయలైనా సరే డిజిటల్ కీని ఉపయోగించి తీసుకోవాల్సిందే.

**పారదర్శకతకోసమే డిజిటల్ కీ**
**వీరబుచ్చయ్య, కరీంనగర్ జిల్లా పంచాయితీ అధికారి**

గ్రామ పంచాయితీల్లో పారదర్శకతకోసమే సర్పంచులు, ఉపసర్పంచులకు డిజిటల్ కీ అమలు చేస్తున్నాం.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. నిధుల దుర్వినియోగానికి డిజిటల్ కీ విధానంతో అడ్డుకట్ట పడనుంది. జిల్లా వ్యాప్తంగా దాదాపు సర్పంచ్, ఉపసర్పంచుల డిజిటల్ సంతకాలను సేకరించాము. పూర్తికాగానే ఈ నెలలో అమలు జరిగే అవకాశముంది.

# రాబోయే ఎన్నికల్లోనూ సీఎం కేసీఆరే

మొదటి పేజీ తరువాయి

**శ్రీవారి సన్నిధిలో మంత్రి గంగుల**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మరోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ అవుతారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తిరుమల శ్రీవారిని సోమవారం తెలంగాణ బిసి,పౌరసరఫరాల శాఖ మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం స్వామి వారికి జరిగే నైవేద్య విరామ సమయంలో దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మంటపంలో వేదపండితులు మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం అందించగా టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి పట్టువస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిటిడి సహకారంతో కరీంనగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 10 ఎకరాల స్థలంలో శ్రీవారి ఆలయం నిర్మించబోతున్నట్లు మంత్రి గంగుల తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తమ ఆస్తిగా భావిస్తారన్నారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మూడోసారి కూడా ప్రజలు కెసిఆర్ గారికి పట్టం కట్టబోతున్నారని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి గంగుల కమలాకర్ వెంట కరీంనగర్ టిఆర్ఎస్ కోఆర్డినేటర్ పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు.

# 117 మంది విఆర్ఓలను ఇతర శాఖల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



27 మ ంది విఆర్ఓలను మున్సిపల్ శాఖలో, 25 మంది విఆర్వోలను వైద్య శాఖలో, 17 మంది విఆర్ఓలను పంచాయతీ రాజ్ శాఖలో, 7 మంది విఆర్ఓలను జనరల్, పంచాయతీ రా్ శాఖలో, 7 మంది విఆర్ఓలను జనరల్, అండ్ పంచాయతీ శాఖలో, 6 మంది విఆర్ఓలను కాలేజీ ఎడ్యూకేషన్ శాఖలో, 5 మంది విఆర్ఓలను పోలీసు శాఖలో, 4 మంది విఆర్ఓలను మిషన్ భగీరథ శాఖలో, 3 మంది విఆర్ఓలను ఇంజనీరింగ్, ఇరిగేషన్ శాఖలో, 3 మంది విఆర్ఓలను ప్రాసిక్యూషన్ శాఖకు, రిజిస్టర్ ఆఫ్ కార్పొరేట్ సొసైటీస్‌కు, ఒకరిని పశు సంవర్థక శాఖకు, ఒకరిని పరిశ్రమల శాఖకు, ఒకరిని పన్నుల శాఖకు, ఆకరిని ఆర్అండ్‌బి జాతీయ రహదారుల శాఖకు, ఒకరిని మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, డిపివో చంద్రమౌళి, డిఐఓ కల్పన, కలెక్టరేట్ ఎఓ కెవై.ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, డిటి రాజా నరేందర్, డిటి.మల్లికార్జున్ రెడ్డి, ఎలక్షన్ డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన 250 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ధరఖాస్తుదారులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వాటికి సత్వరంగా పరిష్కారాన్ని సూచించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి ధరఖాస్తుకు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కరించి పోర్టల్‌లో తీసుకున్న చర్యల వివరాలను పొందుపర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్‌లాల్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్, లాండ్ అండ్ సర్వే అధికారి అశోక్‌కుమార్, డీపీవో శ్రీధర్, మత్స్యశాఖ అధికారి దేవేందర్, డీఆర్‌డివో శ్రీలత రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నవీన్, జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులున్నారు.



# కోరుట్ల వెటర్నరీ కళాశాలలో అద్భుత ఆవిష్కృతం

మొదటి పేజీ తరువాయి

2019సంవత్సరంలో ఈ ప్రాజెక్ట్ మొదలు కాగా 2020నుండి ప్రయోగాలు ప్రారంభించగా, 2022లో సత్ఫలితాలనిచ్చాయి. సరోసగి పద్దతి పద్దతి ద్వారా రాయికల్ మండలంలోని సింగరావుపేట్ గ్రామంలోని రాజశేఖర్‌రెడ్డి అనే రైతు ఆవుకు రెండు మగ దూడెలు, ధర్మపురి మండలంలో ఒక రైతుకు చెందిన ఆవుకు ఒక ఆడ దూడను పుట్టించి సక్సెసయ్యారు.

**ఆడ దూడెల జన్మానికి ప్రయత్నం : అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణకుమారీ**



సరోసగి పద్దతి ద్వారా ఒక ఆవుకు రెండు మగ దూడలు, మరో ఆవుకు ఒక ఆడ దూడను పుట్టించగలిగామని, రాబోయే కాలంలో ఆవులకు కేవలం ఆడ దూడెలు పుటి ్టంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అసిస్టెంట్ ఫ్రొఫెసర్ అరుణకుమారీ తెలిపారు. ఈ సరోగసి (ప్రయోగాల) కోసం మేలు రకం దేశవాళీ ఆవుల నుండి అండాలను సేకరించి 24గంటల తర్వాత ఇంక్యూబేటర్‌లో భద్రపరిచి, 20గంటల తర్వాత అట్టి అండాలు అభివృద్ధి జరిగాయో లేవో చూసుకొని అట్టి వృద్ధి చెందిన అండాలను మేలు రకమైన ఆంబోతుల నుండి సేకరించిన వీర్యంతో ఫలదీకరణం చేసి, ఫలదీకరణ పొందిన అండాలను మళ్లీ 20గంటల ప్రాసెస్ తర్వాత వచ్చిన పిండాలను 7రోజుల పాటూ ఇంక్యూబేటర్‌లో పెంచడం జరిగాకా అట్టి పిండలను రైతుల వద్ద ఉన్న ఎదుకు వచ్చిన ఆవుల దగ్గరకు వెళ్లి ప్రత్యేకమైన పద్దతిలో పిండమార్పిడి చేయడం జరుగుతుంది. ఆవులకు పిండి మార్పిడి చేసే పద్దతిని సరోసగి పద్దతియని, ఈ సరోగసి పద్దతిన రెండు ఆవుల నుండి మూడు దూడెలు పుట్టడం జరిగిందన్నారు. ఈ పద్దతిన తెలంగాణలో మొదటసారియని, ఈ ప్రయోగం విజయవంతం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రయోగాన్ని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పద్దతిన జన్మించిన దూడులు ఎలాంటి అనారోగ్యానికి గురైన, అధిక ఉష్ణోగ్రతను తగ్గుకోగలవన్నారు. తర్వాతి కాలంలో కేవలం ఆడి దూడెలు పుట్టే విధంగా ప్రయత్నాలు జరుగుత్నునట్లు అసిస్టెంట్ ఫ్రొసెసర్ అరుణకుమారి తెలిపారు.



**తక్కువ సమయంలో ఎక్కుడ దూడెలను పుట్టించే అవకాశం :**
**ప్రొఫెసర్, కళాశాల హెడ్ : రామచంద్రరెడ్డి**



సరోగసి పద్దతిన పిండ దానం చేసే ఆవుల నుండి ల్యాబ్‌లో 30 నుండి 40దూడెలను అభివృద్ధి చేసి అద్దె గర్భం ద్వారా మామూలు ఆవుల్లో ప్రవేశపెడితే మంచి దూడెలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. అద్దె గర్భంలో ఆవు, దూడెలను పుట్టించే వినూత్న పద్దతి ద్వారా తక్కువ సమయంలో పాల ఉత్పత్తులు చేసే అవకాశం ఉందన్నారు. ఈ పద్దతిలో ప్రాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రెజిల్ వంటి దేశాలు పెద్ద ఎత్తున పాల ఉత్పత్తులను పెంచుకున్నాయి. స్వాతంత్ర్య రాకముందు మన ఆవులు సంవత్సర కాలంలో 25వందల లీటర్ల పాలు ఇస్తే అక్కడి అమెరికా, బ్రెజిల్‌లోని ఆవులు సైతం పాలిచ్చేవన్నారు. మన దేశం నుండి తీసుకుపోయిన ఆవుల ద్వారా బ్రెజిల్ దేశస్థులు ఎక్కువ పాల ఉత్పత్తులు చేయడంలో సఫలమయ్యారన్నారు. లోకల్ జాతి ఆవులు చాలా అంతరించిపోయాయని, సంకర జాతి ఆవుల ద్వారానే పాల ఉత్పత్తులు పొందుతున్నారని, సంకర జాతి ఆవుల వల్ల విదేశీ రక్తశాతం పెరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. దేశవాళీ ఆవుల పాల ఉత్పత్తులు పెంచుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతుంటాయని, తక్కువ ఖర్చుతోనే ఎక్కువ పాల ఉత్పత్తులు జరుగుతాయన్నారు. కోరుట్ల పరిసర ప్రాంతాల రైతులు ఈ పద్దతిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


# అమ్మనాన్నల మరణంతో అనాధలుగా మారిన చిన్నారులు



**ఇల్లంతకుంట ప్రభాతవార్త ఆగస్టు01:**
ఇల్లంతకుంట మండల పరిధిలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన నాయిని రాజారామ్‌గౌడ్(52) అతని భార్య(47) ఇటీవల మరణించడంతో అమ్మ నాన్నలు లేని వారి పిల్లలు అనాధలుగా మారారు. వివరాల్లోకి వెళితే రాజారామ్‌గౌడ్ ఉపాధి నిమిత్తం గత కొద్ది సంవత్సరాలుగా గల్ఫ దేశాలకు వెళ్ళి పని చేస్తూండగా సరైన ఉపాధి లేక గ్రామంలోని తనకున్న వ్యవసాయ భూమిని అమ్మి గత కొద్ది నెలల క్రితం తన పెద్దకూతురు వందన వివాహం చేసాడు. తను మళ్ళీ గల్ఫ్ దేశాల బాట పట్టాడు. కాని ఇంతలో విధి తన భార్యకు క్యాన్సర్ రూపంలో వారి కుటుంబంతో ఆడుకుంది. తన భార్యకు క్యాన్సర్ చికిత్సకు లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయిస్తున్నాడు. సంపాధన సరిపోవడం లేదు. రాజారామ్ అతను గల్ఫ్ దేశంలో తన భార్య క్యాన్సర్‌తోఇక్కడ దీంతో అతను తీవ్ర మనస్థాపానికి గురై జూలై 10న మరణించాడు. 22రోజులు గడిచినా అతని బౌధికఖాయం ఇంటికి చేరుకోలేదు. కాగా భర్త మరణ వార్త విన్న భార్య, పిల్లలు మరణ వార్త విన్న రోజు నుండి ఏడుస్తూ రాజారామ్ భార్య ఉదయం ఆమె కూడా చనిపోయింది. రాజారామ్ అతని భార్య ఇద్దరు మరణించడంతో వారి పిల్లలు కొడుకు వంశీ ఇద్దరు కూతురు సంజనలు అనాధలుగా మారారు. ఇప్పటికీ తమ తండ్రి భౌతిక కాయం రాకపోవడం తమ తల్లి మరణించడంతో అనాధాలుగా మారిన అ పిల్లల రోదన చూపరుల మనసు కలిచివేసింది. ప్రభుత్వం చొరవతీసుకొని అనధాలుగా మారిన చిన్నారులకు సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎంఆర్సీ భవనంకు ఫ్యాన్ల అందజేత

రామగిరి-ప్రభాతవార్త



రత్నాపూర్‌లోని నూతన ఎంఆర్సీ భవనంకు ఫాన్లు రామగిరి పిఆర్‌టీయూ టిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్‌లో గల ఎంఆర్సీ భవనంలో ప్రస్తుతం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో వారి సౌకర్యార్థం ఫ్యాన్లను రామగిరి పిఆర్‌టీయూ టిఎస్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సంపత్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేగొలపు సదనందం, ప్రధాన కార్యదర్శి బండారి తిరుపతి, సభ్యులు తిరుపతి, మంజులత, స్వరూప, వనజ, వినయ్, రాజమౌళి, లక్ష్మీనారాయణ, సదయ్య, తదితరులున్నారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య తండ్రి కొలిపాక రాయమల్లు పెద్దకర్మ కార్యక్రమంకు ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల బాబు హాజరై సంతాపం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య తండ్రి కొలిపాక రాయమల్లు ఇటీవలే మరణించిన విషయం విధితమే కాగా బేగంపేట్ మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి కుటుంబాల సభ్యులతో మాట్లాడిన ఆయన వారిని ఓదార్చు. ఆయన వేంట నాయకులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపిటీసీలు చిందం మహేష్, కొప్పుల గణపతి,నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం, అంజీం ఖాన్, తదితర నాయకులున్నారు.

## ఆదర్శ పాఠశాలలో తెలుగు, జంతుశాస్త్రం బోధనలకై దరఖాస్తు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ ఆదర్శ పాఠశాలలో 6,7,8తరగతులకు తెలుగు సబ్జెక్టు బోధించుటకై టిజిటి తెలుగు, 9,10,11,12 తరగతులకు జంతుశాస్త్రం బోధించుటకై పిజిటి జువాలజీకి సంబంధించిన అర్హత గల అభ్యర్థులు ఈనెల 4లోపు సంబంధితా సర్టిఫికేట్లతో డెమోకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ అలీమోద్దిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిజిటి తెలుగుకు ఎంఎ తెలుగు, టిపిటి/బిఎడ్+టెట్ ఉండాలని అలాగే పిజిటి జువాలజికి పిజి, బిఎడ్ ఉండాలన్నారు.

## విఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

రామగిరి-ప్రభాతవార్త



విఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను వేంటనే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ వరికిల్ల మల్లేష్ డిమాండ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని తాహసీల్దార్ కార్యలయంలో విఆర్‌ఏలు చేపట్టిన నిరవదిక సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో సంఘీభావంను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలి చాలని వేతనాలతో గత ఏళ్ళుగా విఆర్‌ఏలు పని చేస్తున్నారని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వేంటనే పరిష్కరించి వారికి తగిన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రధాన కార్యదర్శి సంపత్, మంథని ఇంచార్జీ రవి కుమార్, ఈసీ మెంబర్ రాజు తదితరులున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇసెట్ పరీక్షలు

రామగిరి-ప్రభాతవార్త



మంథని జేఎన్‌టీయు యూని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ఇసెట్ పరీక్షలు సోమ వారం ముగిసాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని సెంటీనరీ కాలనీలో గల మంథని జేఎన్ టీయు యూని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇసెట్ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇసెట్ పరీక్షకు ఉదయం 100 మంది విద్యార్థులకు గాను 95 మంది విద్యార్థులు హాజయ్యారని, అదే విధంగా మధ్యాహ్నం 52 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు హాజరైయి పరీక్ష రాశారని కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ తెలిపారు. అదే విధంగా మధ్యహ్నం నిర్వహించిన పరీక్షకు ఒక విద్యార్థి ఆలస్యంగా రావడంతో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇసెట్ కన్వీనర్ నింబంధనల మేరకు పరీక్ష రాయడంకు అనుమతించలేదని తెలిపారు.

## మన ఊరు మనబడికి ఆర్మీజవాన్ ఆర్థిక సహాయం

ఇలంతకుంట ప్రభత వార్త



ఇలంతకుంట మండల కేంద్రానికి చెందిన దుర్శెట్టి శశిదర్ ఆర్మీజవాన్ తను చదువు కున్న పాఠశాల అబివృద్ధీ కోసం రూ.2 వేలు నాగదు ప్రదానో పాధ్యా యుడు మహెష్ చంద్రకు అందజెశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కునబోయిన బాగ్యలక్ష్మీబాలరాజు వార్డు సబ్యుడు చిట్టి ప్రదీప్ రెడ్డీ అంతగిరి హరికృష కోట్టే రాజు అరవింద్ ఫాల్గోన్నారు

## భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

**- ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆ దేవుని అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి శీలం స్వరూప జనార్దన్‌రెడ్డి దంపతుల ఆధ్వర ్యంలో నిర్మించి శ్రీహనుమాన్ దేవాలయంలో జరిగిన విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ గ్రామంలో హనుమాన్ దేవాల యాన్ని నిర్మించి విగ్రహప్రతిష్ట చేసిన శీలం స్వరూప జనార్ధన్‌రెడ్డి దంపతులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబును దేవాలయ రతిష్టకర్త శీలం జనార్ధన్‌రెడ్డి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, మాజీ సర్పంచ్ జంజర్ల పల్లవి శేఖర్, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, మంథని మాజీ సర ్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, ఆరెల్లి కిరణ్, ఇందారపు అనిల్ తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామార్శించిన శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో వివిధ ఆనారోగ్య కారణాలతో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలను సోమవారం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామార్శించారు. స్థానిక గౌడ్స్ వీధికి చెందిన శ్రీపాదయూత్ వ్యవస్థాపక అద్యక్షుడు మాచిడి రాముగౌడ్ తండ్రి మాచిడి లచ్చయ్య గౌడ్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామా ర్శించారు. అదేవిధంగా తాటి రాజయ్యగౌడ్ ఆనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబసభ్యులను పరామార్శించారు. వీరితో పాటు మాచిడి సత్యవతి కుమారుడు శ్రీకాంత్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంథనిలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపాలి

**- బిజెపి నాయకుల డిమాండ్**

మంథని - ప్రభాతవార్త



మంథని పట్ట ణంలోని పోచమ్మవాడతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని బిజెపి పట్టణ అద్యక్షుడు ఎడ్ల సదాశివ్ డిమాండ్ చేశారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని పట్టణంలోని గత కొద్ది రోజుల క్రితం పాత వాటర్ ట్యాంకును కూల్చివేయటం జరిగిందని కూల్చేముందు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోకపోవటంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం కొత్త టా ్యంకుకు కనెక్షన్ ఇచ్చినను ఒకటి రెండు బిందెలు మాత్రమే నీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం విఫలమైయ్యారని ఆయన పేర్కొన్నారు. మిషన్‌భగీరథ ద్వార కొన్ని ప్రాంతాల్లో కలుషితనీరు వస్తుందని వీటిని సేవించిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే పట్ణణ ప్రజలకు తాగునీటి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరు



పింఛన్ పంపిణీ చేస్తున్న యం.పి.పి.

**నందికొట్కూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** మండలంలోని 13 గ్రామాలలో నూతనంగా 220 పింఛన్లు మంజూరు అయినట్లుగా మండల అభివృద్ధి అధికారి శోభారాణి తెలిపారు. అల్లూరు 19, బ్రాహ్మణకొట్కూరు 1, 17, బ్రాహ్మణకొట్కూరు2, 20, దామగట్ల 18, బిజినవేముల 8, కోనేటమ్మపల్లి 11, కొణిదేల1, 24, కొణిదేల2, 19, మల్యాల 14, నాగటూరు 15, శాతనకోట 15, వడ్డెమాను 25, 10.బొల్లవరం 14 పింఛన్లు మంజూరు అయినట్లుగా ఆమె తెలిపారు. కోనేటమ్మపల్లెలో యం.పి.పి. మురళీక్రిష్ణారెడ్డి పింఛన్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య



**కర్నూలు విద య, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలకశాఖ మాత్యులు మాన్యశ్రీ అదిమూలపు సురేష్‌ను సోమవారం ప్రభుత్వ పర్యటనలో భాగంగా కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమా ఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు, యువజన విభా గం ప్రధాన కార్యదర్శి మంకాల కృష్ణకాంత్ శర్మ, సంఘ సభ్యుల బ్రహ్మణ ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ హాఫీజ్‌ఖాన్ అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా పురపాలక సంఘ కార్యాలయంలో కలిసి బ్రహ్మణ జాతి సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కర్నూలు తుంగభద్ర నది తీరాన పంప్‌హౌస్ దగ్గరలో నిరుపయోగంగా ఉన్న భవనమును నగ ర బ్రహ్మణజాతి అపర కర్మలభవనముగా ఉపయోగించుకునే విధంగా మన సంస్థ నిర్వాహణకు ఇవ్వాల్సిందిగా కోరామ న్నారు. సమస్యలపై స్పందించిన మంత్రి పూర్తి సానుకూలత తెలిపినందుకు మంత్రికి, స్థానిక శాసన సభ్యులకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేశారు.

## రోడ్డుపై మురుగునీరు చేరిక

### - ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రోడ్డుపై చేరిన మురుగునీరు

**కౌతాళం, ఆగస్టు01, ప్రభాతవార్త ;** మండలంలోని బాపురం గ్రామంలో బాపురం నుంచి దమ్మలదిన్నెకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. డ్రైయినేజీ కాలువ నీరు రోడ్డుపైకి చేరడంతో అటుగా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై మురుగుకుంటగా మారింది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

### - ముగ్గురు నిందితుల అరెస్ట్ - లారీ సీజ్



**కోడుమూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కోడుమూరు పోలీసులు సోమవారం భారీగా రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వెల్దుర్తి రహదారిలో గోరంట్ల గురుకుల పాఠశాల సమీపాన కొండ ప్రాంతంలో లారీ లోకి రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తుండగా కోడుమూరుఎస్ఐ విష్ణునారాయణయాదవ్ తన పోలీసు సిబ్బందిలో దాడి చేసి అక్రమంగా తారలించేందుకు సిద్ధం చేస్తున్నరేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. మొత్తం ఇరవై ఏడున్నర టన్నుల (450 బస్తాలు) బియ్యాన్ని స్వాధీనంచేసుకుని లారీనీ సీజ్ చేయడంతోపాటు ప్రధాన నిందితుడు సురేంద్రను లారీ డ్రైవర్ సురేష్, క్లీనర్ రవి ప్రకాష్‌లను అరెస్ట్ చేశరు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణు నారాయణ యాదవ్ తెలియజేశారు.

## వార్తప్రభావం..

## నేడు కురుకుందలో గ్రామ సచివాలయ ప్రారంభోత్సవం

**ఆలూరు రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో నేడు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించనున్నారు. ఇటీవల ప్రారంభానికి నోచుకోని సచివాలయం అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు సచివాలయ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. గడప గడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ దేవరెడ్డి కోరారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ దేవరెడ్డి మంత్రి జయరాంను కోరనున్నట్లు తెలిపారు.



## నగర పాలక సంస్థలో నూతన చాంబర్‌ను ప్రారంభించిన మంత్రులు



నూతన చాంబర్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**కర్నూలు మున్సిపాలిటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటి మేయర్ నాయకల్లు అరుణ నూతన చాంబర్‌ను మంత్రులు మున్సిపల్ శాఖ మంత్రి అదిమూలపు సురేష్, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, శాసన సభ్యులు ఎం ఎ హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, జె సుధాకర్, కంగాటి శ్రీదేవి, డిప్యూటి మేయర్ నాయకల్లు అరుణలు ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యాలయ చాంబర్‌ను ప్రారంభించారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అందుబాటులో ఉండేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సౌకర్యార్థం ఈచాంబర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని అందుకు అనుగుణంగానే ఈ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత వంలో పేద ప్రజల సం క్షేమం కోసమే ధ్యే యంగా పనిచేస్తున్నారని ఎటువంటి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందించడంలో మా ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు హర్షిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పూజలు



పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

**బనగానపల్లెరూరల్,ఆగస్టు1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో సోమవారం నాగుల చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ప్రజలు ఉదయం నుండి పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి,శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం,ఇతర ఆలయాల వద్ద ఉన్న నాగదేవతల ప్రతిష్టత ప్రతిమల కట్ట మరియు జీఎం టాకీస్,ఇతర పుట్టల వద్దకు మహిళలు చేరుకుని భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు.నాగప్రతిమలకు పుట్టల వద్ద పాలు,నువ్వుల పిండి,చలిపిండిలు సమర్పించారు.పలువురు మహిళలు నాగదేవతలకు వస్త్రాలు కూడా సమర్పించారు.మండలంలోని నందవరం,నందివర్గం,పలుకూరు, యనకండ్ల,టంగుటూరు,కొత్తపేట,అప్పలాపురం,పసుపల,యాగంటిపల్లె తదితర గ్రామాలలో మహిళలు పిల్లలతో కలిసి నాగులకట్ట,వారికి అందుబాటులో ఉన్న పుట్టల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు.పాలు,ఇతర నైవేద్యాలు సమర్పించారు. మహిళలు పండుగ రోజు నాగదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయాల వద్ద నాగుల చవితి పండుగను పురస్కరించుకుని మహిళలు,పిల్లలు రద్దీ కనిపించింది.పలు గ్రామాలలో వర్షంతో నాగులకట్ట వద్దకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.మంగళవారం నాగపంచమి పండుగను కూడా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు.మహిళలు ఉపవాసం ఉండి నాగదేవతలకు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు.నాగులచవితి నాడు నాగేంద్రుడు శివునికి వాసుకిగా విష్ణువుకు ఆదిశేషుడిగా తోడు ఉంటాడు కాబట్టి ఈ చవితి రోజు విశ్వాసం భక్తుల పూజ,నైవేద్యాలు సమర్పిస్తే సర్వరోగాలుపోయి సౌభాగ్యావంతులు అవుతారని భారతీయుల నమ్మకం.పండుగ రోజున ఊర్లల్లో గుడిలలో ఉన్న పుట్టలలో లేదా ఊరి బయట ఉన్న పాము పుట్టలో పాలు పోస్తారు.పుట్టలో పాలు పోయడం అనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం.సిటీ ప్రాంతంలో నాగులచవితి అంత సందడిగా కనిపించదుకాని గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ఎంతో సందడిగా కనిపిస్తుంది.చవితి నాడు సర్పాలు పూజిస్తే సర్వరోగాలు వైవాహిక దాంపత్య దోషాలు,గర్భ దోషాలు పోయి ఆరోగ్యవంతులవుతారని భక్తుల విశ్వాసంతో పూజిస్తారు.తెలుగు రాష్ట్రాల్లో ఒక్కోచోట ఒక్కో విధంగా నాగుల చవితి పండుగను జరుపుకుంటారు.పట్టణంలో,మండలంలో భక్తిశ్రద్దలతో నాగులచవితి వేడుకలు ఘనంగా జరనుపుకున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం కేసులో నింధితుల అరెస్టు

### - 12గంటలలోపు చేధించిన ధ్వంసం కేసు

### - ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్



అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసులో నింధితుడిని అరెస్టు చేసిన డిఎస్‌పి

**ఆస్పరి,ఆగస్టు 1,ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కేసులో నింధితుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వివరాల మేరకు ఆస్పరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆం అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన కేసులో నింధితుడు మేకల కృష్ణను అరెస్టు చేసినట్లు ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన మేకల కృష్ణ 30సం॥ల క్రితం నుండి ఆదోనిలో నివాసముంటున్నాడు. ఆస్తి తగాదా విషయంలో ఎవ్వరు నాకు సహాయం చేయడం లేదని వారి కుటుంబ సభ్యులతో అన్నదమ్ములతో గొడవపడి చౌరస్తాలోని ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు రాత్రి చేరుకుని అక్కడ ఫుల్‌గా మద్యం సేవించి తాగిన మైకంలో అంబేద్కర్ విగ్రహం చేతిని, ముఖాన్ని ధ్వంసం చేసి పారిపోయాడని డిఎస్పీ పేర్కొన్నారు. ఆస్పరి సర్పంచ్ భర్త రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. అలాగే దళితులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 12గంటల్లోనే నింధితుడిని గుర్తించి పట్టుకున్నామన్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహ పునరుద్దరణ, సర్కిల్‌లో సిసి కెమెరాలు ఏర్పాట్లను కూడ పూర్తి చేస్తున్నట్లు డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. 24గంటలు గడవకముందే కేసును చేధించిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ ఈశ్వరయ్య, ఆస్పరి,ఆలూరు,హాలహర్వి,ఎస్ఐలు వరప్రసాద్, రామానుజులు, విజయ్‌కుమార్, చిప్పగిరి ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపల్లె పికెట్‌ను అకస్మికంగా తనిఖీచేసి జిల్లా ఎస్పీ



అకస్మీక తనిఖీల్లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని శిరివెళ్ల పోలీస్‌స్టేషర్ పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో ప్యాక్షన్ పికెట్‌ను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సోమవారం అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ప్యాక్షన్‌కు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని ప్రజలందరు ఐక్యమత్యంతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. అదేవిధంగా సమస్యలుంటే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఏవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో శిరివెళ్ల సిఐ చంద్రబాబు నాయుడు, రుద్రవరం ఎస్ఐ నిరంజన్‌రెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదాంకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధాకర్

**కర్నూలురూరల్, ఆగస్టు1, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని వెంకాయపల్లె గ్రామంలో పసుపల శాఖ వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క షాపింగ్ కాంప్లెక్స్ మరియు గోదాం భూమి పూజా కార్యక్రమానికి,నందనపల్లె వైఎస్సార్‌సీపీ నాయకుడు శేషిరెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ సోమవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ సన్నాల మహాలక్ష్మి,వైసీపీ నాయకుడు పసుపల బాషా,వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత అనేది రాజ్యాంగబద్దంగా సిద్ధించిన హక్కు



**ఆదోని,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ప్రజలకు ఆహార భద్రత అనేది రాజ్యాంగబద్దంగా సిద్ధించిన హక్కు అని, దశాబ్దాలుగా అమలవుతున్న ఆహారభద్రత కార్యక్రమాలకు గత కొద్దిరోజులుగా రాష్ట్రప్రభుత్వం తిలోదకాలివ్వడం భాదాకరమని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ కె మీనాక్షినాయుడు అనా న్నరు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సోమవారం టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు,రంగస్వామి నాయుడుల ఆద్వర్యంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ రజినీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ నిత్యావసర ధరలపై నియంత్రణ కొరవడిందన్నారు. రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకుల్లో నాణ్యత అంతంత మాత్రంగానే ఉంటోందన్నారు. కందిపప్పు,పంచదార ధరల్ని అమాంతం పెంచి కార్డుదారులకు అదనపు భారం మోపారన్నారు. కేంద్రం అందిస్తున్న ఉచిత బియ్యాన్ని గత నాలుగు నెలలుగా నిలిపివేశారన్నారు. ఈ నిర్ణయం ఆహారభద్రత చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో సంక్రాంతి,రంజాన్,క్రిస్మస్ పండుగలకు రూ.500కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 1.47కోట్ల రేషన్‌కార్డుదారులకు కిట్లు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం రకరకాల కారణాలు చూపించి సుమారు 18.72లక్షల రేషన్‌కార్డులని తొలగించారన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికి సాధారణంగా ఇచ్చే బియ్యంతో పాటు, ఉచిత బియ్యాన్ని కూడ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబునాయుడు,లక్ష్మినారాయణ, తిమ్మప్ప,రవి, బాలాజీ,గోపాల్,రామకృష్ణ,అయ్యన్న, మల్లికార్జున,వీరేష్,రామలింగ,చిట్టిబాబు,శ్రీరాములు, చాంద్‌భాషా,శ్రీనివాసులు,ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రాబివృద్ధి పనులను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి



పనులను పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త :** ఏపి రా ష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారయణ సోమవారంనాడు క్షేత్రంలోని పలు అబివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.వీరి వెంట దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ మరియు దేవదాయశాఖ కమీషనర్ హరిజవహర్ లాల్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భక్తుల వసతి కోసం దేవస్థానం నిర్మిస్తున్న 224 గదుల సముదాయం,లలీతాంబికా వాణిజ్య సముదాయం మరియు ఆలయపుష్కరిణీ మొదలైన వాటిని ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి మాట్లడుతూ మిగిలిన ఫినిసింగ్ పనులు మొదలైనవాటని న్నంటిని రెండు మాసాలలో అనగా సెప్టెంబర్ చివరినాటికి పూర్తి చేయాలని అదికారులను అదేశించారు.అదే విధంగా పుష్కరిణిలోని నీరు ఎప్పటికప్పుడు శు భ్ర మయ్యే విధంగా వాటర్ ప్యూర్ ఫెయిడ్ ప్లాంటును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ఏర్పాటు వలన పుష్కరిణీలోని నీరు శుభ్రంగా ఉంటాయన్నారు.ఈ పరిశీల నలో శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహాణాదికారి ఎస్.లవన్న,ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,ఈఈలు వి.రామకృష్ణ,బాస్కర్,డిఈ నరసింహరెడ్డి,ప్రజాసంబందాలఅదికారిటి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గోన్నారు.

## జిల్లాకు 8 వేలు కొత్త ఫింఛన్లు మంజూరు

### - పాండురంగాపురంలో ఫింఛన్లు పంపిణి చేస్తున్న జిల్లా పిడి శ్రీదర్‌రెడ్డి



వృద్దురాలికి ఫింఛన్‌ను అందజేస్తున్న పిడి శ్రీదర్‌రెడ్డి

**నంద్యాల రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాకు వైయస్ఆర్ ఫింఛన్లు సుమారు 8 వేల కొత్త ఫింఛన్లు మంజూరైనట్లు డిఆర్‌డిఎ వైకెపి శ్రీదర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ఆయన ఫింఛన్ల పంపిణి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ ఫింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు, వృద్ధాప్య, వింతతు ఫింఛన్లు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. నంద్యాల జిల్లాకు మొత్తం 214849 ఫింఛన్లు ఉన్నట్లు తెలిపారు. వీటిలో 173734 ఫింఛన్లను పంపిణి చేసినట్లు తెలిపారు. మిగతావి కూడ త్వరగా పంపిణి చేయాలని అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫింఛన్లు వృద్దులకు, వికలాంగులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వారికి వృద్దాప్యంలో అసరగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి అంకన్న, సర్పంచ్ దౌవులాతమ్మ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మండలానికి 403 ఫింఛన్లు మంజూరు:** నంద్యాల మండలానికి 403 కొత్త ఫింఛన్లు మంజూరైనట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మంజూరైన ఫింఛన్లు ఈరోజు నుంచే వృద్దులకు, వికలాంగులకు తదితరవారికి పంపిణి చేసినట్లు తెలిపారు.

## 110 మందికి ఉచిత శస్త్రచికిత్సలు

### - రూ.40 లక్షల విలువైన వైద్యసేవలు నిరుపేదలకు



శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులతో వైద్యులు

**నంద్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన చెవి, ముక్కు, గొంతు ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గత వారం రోజులుగా మధుమణి నర్సింగ్ హోం అధ్వర్యంలో ఈఎన్‌టి వైద్యులు డా.మధుసుధన్‌రావు, డా.మణిదీప్, డా.నాగమణిల అధ్వర్యంలో వారం రోజులుగా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో 110 మందికి శస్త్ర చికిత్సలు, 1000 మందికి ఓపిడిలో పరీక్షలు ఉచితంగాచేసి మందులు పంపిణి చేశారు. రూ.40 లక్షల విలువైన వైద్యసేవలు నిరుపేదలకు అందించారు. తన తల్లిదండ్రులైన చిత్తులూరి వెంకటశెట్టి, పుల్లమ్మల జ్ఞాపకార్థం గత 30 సంవత్సరాలుగా ఈశస్త్ర చికిత్సలు ఉచితంగా చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడ ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రముఖ ఈఎన్‌టి నిపుణులు డా.జానకీరాం, డా.దీపక్ హాల్దిపూర్, డా.తుషార్‌కాంతిఘోష్, డా.విద్యాసాగర్, డా.శ్రీనివాసమూర్తి, డా.హర్షిద్, డా.శ్రీపతినాయుడు, డా.శ్రీనివాసకిశోర్‌లు పాల్గొని ఉచిత శస్త్రచికిత్సలు చేశారు. శస్త్రచికిత్సలకు అవసరమైన అనస్థీషియా సేవలు డా.రవికృష్ణ, డా.మాధవిలు అందజేశారు. ముగింపు సమావేశం సందర భంగా మాట్లాడుతూ నంద్యాలలో నవంబరలో జరగనున్న రాష్ట్రస్థాయి ఐఎంఎ సదస్సులో డా.మదుసూధన్‌రావుకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ఐఎంఎ అధ్వర్యంలో అందజేయనున్నట్లు ఐఎంఎ ప్రసిడెంట్ ఎలెక్ట్ డా.రవికృష్ణ తెలిపారు. ఉచిత చికిత్సలు నిర్వహించిన 110 మందికి ఎటువంటి సమస్యలు లేకుండా కోలుకోవడం జరిగిందన్నారు. ప్రతియేట నిరుపేదల కోసం ఈమధుమణి చారిటబుల్‌సొసైటి అధ్వర్యంలో ఉచిత సేవలు అందిస్తామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

## పొణకలదిన్నె గ్రామంలో గడప గడపకు వైయస్సార్

**నందవరం 01 ఆగష్ట్ ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ వారధిగా పథకాలు అందిస్తున్నామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే తనయుడు వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.. మండల పరిధిలోని పొణకలదిన్నె గ్రామంలో సోమవారం గడప గడపకు వైయస్సార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. అనంతర ం గ్రామంలో నూతన సచివాలయానికి భూమిపూజ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.. అమ్మఒడి,రైతుభరోసా,వృధ్యపుఫించన్ పెంపు, 45ఏళ్ళు దాటిన మహిళలకు ఆర్థిక సహాయం,ఆటోడ్రైవర్ల కు,టైలర్లకు, రకరకాలుగా నిరుపేదలకు కులమత బేదవర్గలను చూడకుండా ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.. ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూచి ఓర్వలేక వైసీపీ పార్టీపై బురద జల్లుతుందన్నారు.. గతంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చలేక అధికార పార్టీని పస లేదనడం వారికి సిగ్గుగాలేదనని వారు ప్రశ్నంచారు.. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ కన్వీనర్,సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ శివారెడ్డిగౌడ్,ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి,పోణకలదిన్నె సర్పంచ్ గొల్లాపావణి,నాగరాజు,యంపిటిసి జైపాల్‌రెడ్డి,సోమలగుదుర్ వెంకటేశ్వర్‌రెడ్డి,నందవరం రమేష్‌గౌడ్,యల్లాగౌడ్,మండలాధికారులు పిఆర్‌ఏఈ జయన్న,పంచాయితీ సెక్రేటరి నౌసన్న,పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రాముదు,మల్లిఖార్జున గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటిర్లు గ్రామ వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు..

## స్పందన ఆర్జీలను సత్వరమే పరిష్కరించండి

### - స్పందన అధికారులను అదేశించిన జేసి



స్పందన ఆర్జీలను స్వీకరిస్తున్న జేసీ

**నంద్యాల, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పం దన కార్యక్రమంలో స్వీకరించిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరి ంచాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను అదేశించా రు. సోమవారం స్పందనలో డిఆర్వో పుల్లయ్యతో ఆర్జీదారుల నుంచి ధరఖా స్తులను స్వీకరించారు. స్పందన ఆర్జీలు బియాండ్‌ఎస్‌ఎల్‌ఎలోకి వెళ్తున్నా యని సంబంధిత మండల తహాశీల్దార్లు విఆర్‌ఓలకు షోకాజ్‌నోటీసులు జారీచేయాలని డిఆర్వో పుల్లయ్యను అదేశించారు. సమస్యలపై ఆర్డీఓలు ప్రత్యేక దృష్టిసారించి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 24 గంటల్లో పరిస్కరించాల్సిన దరఖాస్తులు, 48 గంటల్లో పరిష్కరించాల్సినవి క్లియర్ చేయాలని ఆమె అదేశించారు. సమస్యల పరిష్కారంలో ఏదైనా సాంకేతిక సమస్యలుంటే టెక్నిషియన్‌ను సంప్రదించి క్లియర్ చేసుకోవాలని ఆమె సూచించారు. కోర్టు కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలి. వార్తపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై స్పందించి యాక్షన్ టెకెన్ రిపోర్టులతో పాటు రిజాయిండర్ పంపాలని అధికారులను అదేశించారు. సమస్యల్లో కొన్ని పాణ్యం మండలం కౌలూరు నివాసి మాణిక్యమ్మ తనకు గతంలో ఇంటిపట్టా మంజూరైందని ఇళ్లు పునాది వరకు వేసుకున్నానని తన కొడుకు అనారోగ్యరిత్యా ఇళ్లు మధ్యలో నిలిపివేశానని ప్రస్తుతం జగనన్న లేఅవుట్‌లో ఇళ్లు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని తెలిపా రు. నందికోట్కూరు మండలం నాగటూరులో సర్వేనం. 358/ఎలో 3 ఎకరాలు ప్రభుత్వ భూమి సాగుచేసుకుంటున్నాని పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని చెన్నయ్య కోరారు. పట్టణంలో 80 అడుగుల రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలంటూ బాధితులు జేసిని కోరారు. నంద్యాల మండలం పెద్ద కొట్టాలలో మేరమ్మ అనే మహిళ సర్వేనం.848/ఎలో 1.20 ఎకరాలు భూమి అన్‌లైన్‌లో ఎక్కించకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. 175 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవిం చుకున్నారు.

## అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయించిన కమిషనర్

### వార్తా ప్రభావం

**ఆదోనిలీగల్, ఆగస్ట్01, ప్రభాతవార్త ;** ఆదోనిలోని అందమైన, ప్రశాంత వాతావరణం కలిగిన ఎస్కేడీ కాలనీలో 'పందుల స్వైర్యవిహారం' అనే శీర్షిక సోమవారం ప్రచురితమయ్యింది. ఈ వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఘాటుగా స్పందించి తమ స్బిందించే ఆ ప్రాంతాన్ని సోమవారం శుభ్రం చేయించారు. బ్లీచింగ్ ఫౌడర్ వేయించి శుభ్రం చేయించారు. అలాగే ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడారు. కాలనీల్లో విచ్చలవిడిగా పందులు తిరుగుతున్న మాట వాస్తవమేనని, వాటిని ఊరి బయటకు తరలించే ఏర్పాట్లు చేస్తా మన్నారు. పందుల యజమానుల కు ఊరి బయట దూరంగా స్థలం కేటాయించి పందులను అక్కడే ఉంచేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.



## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**- కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదె అంజలీ దేవి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగాల పేరుతో జరిగిన దందాలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదె అంజలి దేవి, పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సామాన్యునిగా ఎదిగిన ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న విపక్షాలు సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ సౌలభ్యం కోసం అమాయకులైన ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ చౌకబారు రాజకీయాలు చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఎదుగుదలను జీర్ణించుకోలేని విపక్షాలు, మాజీ మహిళా కార్పొరేటర్ ఫేస్‌బుక్‌లో నిరాధారమైన పోస్టులు పెడుతున్నారని అన్నారు. డబుల్ ఇంజన్ ఎమ్మెల్యేపై వచ్చే ఆరోపణలను నిరూపించాలని , లేని పక్షంలో న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తీన్మార్ మల్లన్న ఖబర్దార్ ఎమ్మెల్యేపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గుడెల్లి రామచందర్, ఎర్రవెల్లి గోపాల్ రావు, దాసరి బాలరాజు, విజయ చంద్రశేఖర్, పులి రాకేష్, నల్ల మధూకర్ రెడ్డి, పోగుల వీరారెడ్డి, పోయిల సంపత్, వలీయుద్దీన్, ప్రశాంత్ గౌడ్, రాజయ్య, శంకర్, ఒదెలు, రవి తదితరులున్నారు.

## సింగరేణి సేవా సమితి కోర్సుల ఫ్యాకల్టీలకు ఇంటర్వ్యూ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న కుట్టు మిషన్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ ఇచ్చేందుకు ఫ్యాకల్టీ సభ్యులకు సోమవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఎస్ఓటూజిఎం సాంబయ్య ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యుల విద్యార్హతలు, వారు నేర్పబోయే కోర్సులకు సంబంధించి సర్టిఫికేట్స్, కోర్సులకు సంబంధించిన ఇతర వివరాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ ఇంటర్వ్యూలో 30 మంది ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులుగా అఫీషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల దినోత్సవం

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



ఆటో డ్రైవర్లు దినోత్సవం సందర్భంగా మహాత్మానగర్ గ్రామ పంచాయితీ పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఆటో డ్రైవర్లను రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డ , స్థానిక సర్పంచ్ జక్కని శ్రీవాణి, రవీందర్, స్థానిక కార్పొరేటర్ నల్ల శారద, రవీందర్, ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్‌రెడ్డి, ఆటో యూనియర్ అధ్యక్షుడు గూడ తిరుపతి, ఆటో డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ నేత రియాజ్ దళిత వ్యతిరేక విధానాలను విడనాడాలి

**- లేకపోతే హెచ్ఎంఎస్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**- సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ దుర్గాప్రసాద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ దళిత వ్యతిరేక విధానాలను విడనాడాలని సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ సొప్పదండి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేకపోతే హెచ్ఎంఎస్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు చెందిన దళిత జిఎంను గత కొన్ని రోజుల క్రితం హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ దుర్భాషలాడిన విషయం అందరికి తెలిసిందేనని, ఈ క్రమంలో దళిత సంఘాల ఆగ్రహానికి గురయ్యారని, దీంతో జిఎం కల్వల నారాయణను హెచ్ఎంఎస్ నేత రియాజ్ క్షమించమని కోరడంతో జరిగిందని, ఆ విషయాన్ని దళిత సంఘాలు ఒక్కసారి అవకాశం మన్నించాయని తెలిపారు. మళ్లీ రియాజ్ అహ్మద్ లాంటి ధోరణే హెచ్ఎంఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వంలో కనిపించిందని అన్నారు. ఈ నెల 18న హెచ్ఎంఎస్ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో హెచ్ఎంఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు తోట వేణు రియాజ్ సమక్షంలోనే జిఎం కల్వల నారాయ ణను వ్యక్తిగతంగా దూషిస్తూ మాట్లాడటం జరిగిందని తెలిపారు. దీనిపై హెచ్ ఎంఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి రియాజ్‌ను ప్రశ్నిస్తే తోట వేణుపై చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారని, ఇంత వరకు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అంటే రియాజ్ అహ్మద్ ద్వితీయ శ్రేణి నాయకులను ఈ విధంగా ప్రోత్స హిస్తున్నారన్నట్లేనని పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గంపై రియాజ్ వివక్షత కొనసాగిస్తున్నాడన్న విషయం దీంతో స్పష్టమ వుతుందని, ఆది నుంచి ఇప్పటి వరకు తాను ఇచ్చిన మాటకు కట్టుబడి తోట వేణును బహిష్క రించపోతే సింగరేణి దళిత ఉద్యోగులు ఆధ్వర్యంలో హెచ్ఎంఎస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## శిథిలావస్థలో గుండి బ్రిడ్జిపై ప్రమాదం జరిగితే బాధ్యతెవరిది?

రామడుగు, ప్రభాతవార్త:



మండలంలోని గుండి గోపాల్‌రావుపేట ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి సుమారు 20 సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకుందని గ్రామ సర్పంచ్ గుండి మానస పేర్కొన్నారు. సోమవారం పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రానైట్ వాహనాల రాకపోకలతో ప్రమాదం జరిగితే ఎవరి బాధ్యత అని ప్రశ్నించారు. క్వారీలదా? పోలీసు అధికారులదా? అన్నారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో కొద్దిరోజుల క్రితం పంచాయితీ నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. ఆదివారం రాత్రి గ్రామం నుంచి వెళుతున్న గ్రానైట్ వాహనాలను ఉపరసర్పంచ్ మేడి శ్రీనివాస్ గ్రామస్థుల సహకారంఒ అడ్డుకున్నారని, స్థానిక పోలీసులకు ఎవరో సమాచారం ఇస్తే వాహనాలు అడ్డుకోవడానికి మీకేం అధికారం ఉందంటూ పట్టుకున్న వాహనాలను విడిపించారన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగితే క్వారీ ఓనర్లు బాధ్యత తీసుకుంటారా? లేక పోలీసు అధికారులు తీసుకుంటారా అని ప్రశ్నించారు. సమావేశంలో విడిసి చైర్మన్ గుండి ప్రవీణ్, ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ తదితరులున్నారు.

## పెన్షన్ పోరు ధర్నా ను విజయవంతం చేయాలి

**-బీఎస్పీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం**

మానకొండూర్,ప్రభాతవార్త :



జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు పెన్షన్ పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం పిలుపు నిచ్చారు. సోమవారం మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, పచ్చునూర్ గ్రామాల్లో బీఎస్పీ పెన్షన్ పోరు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి, పెన్షన్ రాని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిషాని రామచంద్రం మాట్లాడుతూ గ్రామల్లో పెన్షన్ కు అర్హులై ఉన్నప్పటికీ ప్రభుత్వం నాలుగేళ్లుగా పెన్షన్ ఆరోపించారు. నేడు మండల కేంద్రంలో జరిగే పెన్షన్ పోరు ధర్నా కు వేలాది గా వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా పచ్చునూర్ గ్రామంలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసరి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు ఎల్కపెల్లి లచ్చన్న, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి కోడం రమణ అన్నారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమ వేశంలో కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని,కనీస వేతానలు అమలు చేయాలని అన్నారు.కార్మిక వ్యతిరేఖ 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని హామాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 3వ తేదిన ఉదయం 10గంటలకు సుందరయ్య పార్క్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ ప్రారంభించి ఇందిరా పార్క్ వరకు ర్యాలీ చేపట్టి పెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ట్రాన్స్ పోర్ట్,బీడి,పవర్‌లూం అనుబంద రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరు పెద్ద ఎత్తున్న పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## విద్యార్థులను సన్మానించిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021-22సంవత్సరం పదో తరగతిలో ఫలితాలలో పాఠశాలలో నే ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశ్యాలకు ప్రథమ స్థానం సాధించిన బుస వినయ్, ద్వితీయ స్థానం సాధించిన శివరాత్రి అవినాష్ లకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి రూ.2016రూపాయలతో పాటు పూలమాల,శాలువాతో పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామానికి చెందిన ఉదో ్యగులు హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగుల పేరుతో ఉన్న ఊరికి చదువుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయని గ్రామంలోని నిరుపేదలకు బియ్యం పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. అంతేకాంకుండా ప్రతి ఒక్క యువకుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని, యువతకు ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తూన్న హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులను గ్రామ ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవ సతీష్‌రెడ్డి, గ్రామ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, గ్రామ ఉపసర్పంచ్ గొండ శ్రీకాంత్, ఉపాధ్యాయుల బృంధం, గ్రామ హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యూట్రీషన్ కిట్ల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్లో భాగంగా 11-14సంవత్సరాల కిశోర,దివ్యాంగ బాలికలకు...ఐసిడిఎస్ మహిళలు...పిల్లలు....వికలాంగులు, వృద్ధుల శాఖ తరపున హెల్త్ అండ్ న్యూట్రీషన్ కిట్లు సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ కేతిరెడ్డి వనిత హాజరై...కీసర సంగీత-పర్లపల్లి, ఉప్పరపు రచన-పొలంపల్లి, కంది స్పందన-అల్గునూర్, అలువాల శివప్రసన్న-నుస్తులాపూర్ వికలాంగ కిశోర బాలికలకు న్యూట్రీషన్ కిట్లను అందజేశారు. ఈ న్యూట్రీ కిట్స్ కేంద్ర ప్రభుత్వం నుంచి సాగ్(స్కీమ్ ఫర్ అడల్ సెంట్ గల్స్)పేరుతో 11సంవత్సరాల నుండి 14సంవత్సరాల మధ్య వయస్సుగల కిశోర బాలికలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పంపినీ చేస్తారన్నారు. ప్రధానంగా కిశోర బాలికలు ఎదుగుతున్న వయస్సుతోపాటు...చాలా వరకు పౌష్టికాహారం లోపంతో ఇబ్బంది పడుతున్నారని అందుకే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ న్యూట్రీషన్ కిట్లలో ఆవునెయ్యి, గోదుమలు 5కిలోలు, ప్రోటీన్ పౌడర్, మాత్రలు కూడా ఉంటాయి. ఈ మాత్రలను స్థానిక డాక్టర్ సూచన మేరకు వేసుకోవాలని రూరల్ సీడీపీవో సభిత తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అల్గునూర్ కార్పొరేటర్ సల్లా రవీందర్, సిడిపివో సబిత, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, సూపర్ వైజర్ శ్రీలత, అంగన్ వాడీ టీచర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు డాక్టరేట్ అవార్డు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణానికి చెందిన 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణకు అరుదైన గౌరవం దక్కింది. కరోనా కష్టకాలంలో అనేక సేవలు అందించి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నందుకు గానూ ఆసియా వేదిక కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా తమిళనాడులోని హోసూల్ క్లారిస్టా హోటల్‌లో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా యొక్క సేవలను గుర్తించి ఇంతటి గౌరవాన్ని అంది ంచ డంతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియా వేదిక కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రకాష్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా చైర్మెన్ ఆకుల రమేష్ హరిదాస్, అసిస్టెంట్ జడ్జీ ఆంధ్రప్రదేశ్ మనోకరం, తమిళనాడు వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు పట్టార్ నరసింహారెడ్డి, సదాశివరారెడ్డి, రాజు, బాబు, విజయన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలి

రాయికల్, ప్రభాతవార్త




అన్ని వనరులున్నా అల్లీపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాయికల్ మండల కేంద్రానికి, జగిత్యాల మండల కేంద్రానికి 15కిలో మీటర్ల మధ్యలో అల్లీపూర్ గ్రామం ఉంటుందన్నారు. రాయికల్ మండలంలోనే మేజర్ గ్రామ పంచాయితీ అల్లీపూరని, మండల కేంద్రానికి కావాల్సిన అన్ని రకాల వసతులు కలిగి ఉందన్నారు. గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు రవాణా భారం, కార్యాలయాల భారం తగ్గి అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అల్లీపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

# పురుగుల అన్నం తినలేక పోతున్నాం

**-ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఆవేదన**

**-పట్టించుకోని అధికారులు**

మానకొండూర్, ప్రభాతవార్త :





మానకొండూర్ మండలంలోని రంగపేట-పోచంపల్లి ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు గత కొంతకాలంగా పురుగుల అన్నం పెట్టడంతో పాఠశాల విద్యార్థులు తీవ్రమైన అనారోగ్యానికి గురువుతున్నారని సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆరోపణలు వనిపిస్తున్నాయి. ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 700మంది విద్యార్థులు, బాలికల వసతి గృహంలో సుమారు 90మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులకు గత కొంతకాలంగా అన్నంలో తెల్ల పురుగులు, లక్క పురుగులు వస్తున్నాయని, పురుగుల అన్నం తినలేక పోతున్నామని తల్లిదండ్రులకు విద్యార్థులు ఆవేదనతో చెప్పు కుంటున్నట్లు సమాచారం. పాఠశాలలోని భోజన విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదనీ పలువురు విద్యార్థులు ప్రతిరోజు ఇంటి వద్ద నుండే భోజనాన్ని తీసుకు వెళ్తున్నారు. పాఠశాలలో మధ్యహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని సమాచారం మేరకు తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈవో మధుసూదనాచారి జులై 30న మద్యాహ్నం ఆదర్శ పాఠశాల బాలిక వసతి గృహాన్ని తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా కడుపును మాడ్చుకుంటున్నామని ఆరోపిస్తున్నారు. హాస్టల్లో బియ్యంలో ఏర్పడిన తెల్ల పురుగుల విషయమై ముందుగానే పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. సమాచారం మేరకు జులై 30న మడల అధికారులు వసతి గృహాన్ని తనిఖీ చేపట్టి బియ్యంలో పురుగులు లేకుండా తొలగించి విద్యార్థులకు భోజనం అందించాలని అధికారులు సూచించారు. అధికారులు అదేశించినప్పటి నుండి మళ్లీ అన్నంలో తెల్ల పురుగులు కనిపిస్తూనే ఉన్నాయి.పురుగుల అన్నం తినలేము బా బోయ్ అంటూ విద్యార్థులు ఆవేదనతో మొరపెట్టు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయమై మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా శనివారం రోజు వాలిక వసతి గృహాన్ని తనిఖీ చేశామని, విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టవద్దని, అవసరమైతే నిల్వ చేసిన బియ్యాన్ని తొలగించి, నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలకు విద్యార్థుల కోసం తెప్పిస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని తహసీల్దార్ కోరారు.

## వైభవంగా శివముష్టి వ్రతం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని సామూహిక శివముష్టి వ్రతం పాలెపు రాముశర్మ ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా శివునికి అభిషేకం, అన్నపూజ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లాడి ప్రవీణ్, తాటికొండ ఆంజనేయులు, చిద్రాల వినోద్, కంటాల భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరునక్షత్ర మహోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణం లోని అతిపురాతమైన ఆలయం శ్రీరుక్మిణి, సత్యభామ, గోదా లక్ష్మీ సమేత శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో శ్రీగోదా దేవి తిరునక్షత్ర మహోత్సవం సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు సేనాపతి ప్రవీణ్ అమ్మవారికి పంచామృత సహిత నవ కలశ స్థాపన తిరుమంజన ఉత్సవం, సామూహిక కుంకమార్చన, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బెల్లం విక్రేతపై కేసు నమోదు

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని ఒడ్డె లింగాపూర్ గ్రామానికి చెందిన ఎలుగందుల వీరేశం నాటు సారా తయారీకి ముడి పదార్థాలయిన బెల్లం, పటిక విక్రయి స్తున్నారన్న సమాచారం మేరకు జగిత్యాల స్టేషన్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పటిక, బెల్లం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు నాటుసారా తయారు చేసే వ్యక్తులకు బెల్లం, పటిక విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్‌ను అతిక్రమిస్తే సంవత్సరం జైలు శిక్ష లేదా రూ. లక్ష జరిమానా విధించబడుతుందన్నారు.

## ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని మటన్ షాపుల యాజమానులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ మాట్లాడుతూ మాంసం విక్రయించే వ్యాపారస్తులు ఆరోగ్యకరమైన జంతువు మాంసాన్ని మాత్రమే విక్రయించాలని తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్లపై కూర్చొని మాంసం విక్రయించవద్దని, ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించి డబ్బాలలో మాత్రమే మాంసం విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిసె ్టంట్ ప్రవీణ్‌కుమార్, మాంసాహాయ విక్రయదారులు పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మాజీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డిల చొరువతో మంజూరైన 6గురికి సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన రాచకొండ మమత, దేశవేని పద్మ, అల్లూరి దేవన్న, ముక్కెర లాస్య, పానుగంటి శిరీష, జంగ గణేష్‌లకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, సర్పంచ్ గంగప్రసాద్, నాయకులు కిరణ్‌రావు, సంజీవ్, లావణ్య, విజయ, హైమత్, గంగాధర్, గంగారావు, రాజేష్, సాగర్, మల్లేష్, భూమగంగారాం, మహేష్, జనార్ధన్, రాజు, మల్లేష్, గంగారాం, అజయ్, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారం, అయిలాపూర్, పైడిమడుగు గ్రామంల్లోని షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ స్థానం పొలాస ఆధ్వర్యంలో తాటిప్రతిలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓంప్రకాష్, పద్మజలు మాట్లాడుతూ పంటల్లో వచ్చే చీడపీడల నివారణను గుర్తించి వాటిని నివారించడంలో మెలుకువలను సూచించారు. లేట్ ఖరీఫ్‌లో నువ్వుల సాగు చేసే విధానం, విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బలరాం, డీప రజినిదేవి, ఏఓ నాగమణి, ఏఈఓలు నరేష్, రాఘవేంద్రన్, ఏడీఆర్ ఉమాదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ల దొంగలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలి

**- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



మోటర్ల దొంగతనాలపై పోలీస్ అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపించాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డిక్రిష్ణారెడ్డి కోరారు. మండల పరిధిలోనిపెద్మకుర్మపల్లి, రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేటలో దొంగిలించబడ్డ మోటర్లు దొరకకపోవడం విడ్డురంగా ఉందని అన్నారు. మోటర్ల దొంగలను పూర్తి స్థాయిలో విచారించి రైతుల మోటర్లను రికవరి చేయాలని కోరారు. మోటర్ల దొంగలను పట్టుకోవడంలో చాకచక్యం చూపిన పోలీసులను అభినందిస్తున్నమని మిగిలిన మోటర్లను రికవరి అయ్యేలా పోలీస్ ఉన్నతాధికారులు శ్రద్ద చూపాలని కోరారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన తహసీల్దార్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్‌లో ఉన్న మోడల్ స్కూల్‌ను మండల తహసీల్దార్ అంబటి రజిత సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న బోజన వసతులు సదుపాయాలు పాఠశాల సంఖ్య, స్థానిక పరిస్థితులను తెల్సుకున్నారు. విద్యార్థుల వసతిగృహాన్ని సందర్శించి వారి సమస్యలనుస్వయంగా అడిగి తెల్సుకున్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్ స్థానిక పరిస్థితులను తహసీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐసి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు అనారోగ్య సమస్యలు దూరం

**-ఐసిడిఎస్ పిడిపిఒ కస్తూరి**

చొప్పదండి ప్రభాతవార్త:



తల్లులు పిల్లలకు పాలను అందిస్తే అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడిపిఒ కస్తూరి అన్నారు. ఈమేరకు పట్టణంలోని అంగన్‌వాడి సెంటర్ 9లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలకోసం ముందడుగు వెద్దాం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రిపాలను కూడా పట్టాలని ముర్రి పాలలో అనారోగ్య సమస్యలు దూరం చేసే శక్తి ఉంటుందని అన్నారు. ప్రతి తల్లి విధిగా తమ పిల్లలకు పాలను పట్టాలని సూచించారు. తల్లులు గర్భవతులు యుక్త వయస్సు కలిగిన మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వైద్యుల సలహాలు, అంగన్‌వాడి సిబ్బంది సలహాలు పాటించాలనికోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాండ్ల మానసగంగయ్య గౌడ్, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు కోమల, సిబ్బంది అంజమ్మ, గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆసుపత్రిలో 12 మందికి ఆరోగ్యలక్ష్మిలో భాగంగా బోజన సదుపాయం కల్పించారు.

## ప్రమాదవశత్తు గుంతలో పడి వృద్దుడు మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :

ప్రమాదవశత్తు గుంతలో పడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గొల్లపల్లి ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. అయన కథనం ప్రకారం.

గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామానికి చెందిన కొప్పు చంద్రయ్య, వయస్సు 68 సంవత్సరాల వృద్దుడు గత నెల 27న బుధవారం రోజున తన టివియస్ మొపేడ్ ద్విచక్ర వాహనం పై పెగడపెల్లి లో గల వారి బందువుల ఇంటికి వెళ్లి తిరిగి అదే రోజు వస్తుండగా మార్గ మధ్యలో రాత్రి 8.30 గంటలకు రంగదామునిపల్లి గ్రామ శివారులో వాహానం అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న గుంతలో పడగా, అతని తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలయ్యాయి. కగా చంద్రయ్య కరీంనగర్‌లో చికిత్స పొందుత సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుని భార్య కొప్పు సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ శుద్ద చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శ్రీస్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. సాయంత్రం కళ్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న చిగురుమామిడి కళాకారిణి

**ఉగాది నంది పురస్కారంతో బాటు, ఫోక్ స్టార్ అవార్డు కైవసం**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చీదురు (పాశం) సుమలత రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జానపద కళాకారిణిగా ఎన్నో ప్రశంసలు, అవార్డులతో బాటు జాతీయ ఉగాది నంది పురస్కారాన్ని కూడా కైవసం చేసుకొని మ్యూజిక్ టీచర్‌గా మరేంతో మంది కళాకారులను తయారుచేయుటకు కృషి చేయడం అభినందనీయం. తన చిన్నతనం ఎనమిదవ తరగతి నుండే కళారంగంపై మక్కువ పెంచుకొని గాయనీగా, జానపద నృత్య కాళాకారిణిగా, కూచిపూడి నాట్యంలో కూడా ప్రవేశం పొంది పలు వేదికలపై కళా ప్రదర్శనలు ఇచ్చి, 2001 సంవత్సరంలో తెలంగాణ ధూం ధాం కార్యక్రమంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన సుమలత అందరి మన్ననలు పొందినది. క్రాంతి జ్యోతి ఫౌండేషన్ పరకాల వారి ఉగాది నంది పురస్కారంతో బాటు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఆదర్శ జానపద సాంస్కృతిక కళాసంస్థ వారి తెలంగాణ ఫోక్ స్టార్ అవార్డును కూడా సుమలత కైవసం చేసుకొని ఎంతో మంది కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తాను కడు పేదరికంలో ఉన్నప్పటికి కళ, కళ కోసం కాదు, ప్రజల కోసమని, సమాజంలో తనదైన శైలిలో ఎంతో కొంత మంచిని పాట ద్వారా, జానపద నృత్యాల ద్వారా ప్రజానీకానికి అందించాలని పాశం సుమలత కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి పేదకళాకారులను ఆదుకోవాలని, ఆర్థికపరమైన చేయూతను అందించి కళను బతికించాలని కళాకారులు, కళాభిమానులు, కళాప్రియులు కోరుతున్నారు.

## అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లుమంజూరు చేయాలని ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ కోరారు. ఈ మేరకు గుమ్లాపూర్ గ్రామానికి చెందిన 100 మందికిపైగా అర్హులైన నిరుపేదలతో మండల తహసీల్దార్ కార్యాలయాన్ని చేరుకుని తహసీల్దార్ అంబటి రజితకు వినతిపత్రం అందజేసి కార్యాలయం ముందు దర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీలోనిరుపేదల అందరికి డబుల్ బెడ్‌రూములు ఇస్తానని ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు. గత కొద్దిరోజులక్రిందట కురిసిన బారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయి సహజీవనం అస్తవ్యస్తమైందని అన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూములు కేటాయించాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామస్తులతో దర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అద్యక్షులు కోలపూరి కార్తిక్, బత్తుల రవి, ఎడ్ల సురేష్, ఏముండ్ల రవి, బుర్ర అశోక్, బండారిదినేష్ గౌడ్, ప్రశాంత్, రవి, కొలపురి మల్లేశం, అంజయ్య, అంజలి, శాంతమ్మ, జమున, కనకమ్మ, ప్రమీల, కనుకయ్య, పద్మ, కంకణాల సంతోష్, ఆగవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అన్నదానం

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం రోజున ఎలిగేడుకు చెందిన వెంగళదాస్ రాజేశ్వరి కనకయ్య జ్ఞాపకార్థం కుమారుడు టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాస్ రజిని శ్రీదర్ అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వ హించారు. శ్రవణమాసం లో నాలుగు సోమవారాలు అన్నదాన కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అడిగొప్పుల లింగమూర్తి, నల్ల వెంకటేశం, పెగడ కిషన్, నల్ల శ్రీనివాస్, మేరుగు శ్రీనివాస్, నల్ల సాయి, మిట్టపల్లి సన్నీ, వలస రాజమౌళి, అడిగొప్పుల సతీష్, గుండేటి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఏఎంసి చైర్మన్ పత్తిపాక

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలను ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ సోమవారం సందర్శించారు. పాఠశాలల తరగతి గదులను ఆయన పరిశీలించి విద్యార్థులు ఉపాధ్యాయులతో విద్యాబోధనపై చర్చించారు. అనంతరం ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు పాఠశాలల్లో ప్రతిరోజు క్రీడలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు సతీష్‌కు సూచించారు. అనంతరం ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, సుజాత, శ్రావణి, శిరీష, కళ్యాణి, జ్యోతి, సుప్రియ, పవిత్ర, అనూష, ప్రియాంక, అంజలి, కార్తీక, లావణ్య, సమత, నవ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి వారిని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ దంపతులు స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ ఏఈవో బి.శ్రీనివాస్, పర్యవేక్షకులు నాగుల మహేష్ స్వామివారి శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్‌పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్ ఉన్నారు.

## పాలిసెట్ చివరి విడత ధృవపత్రాల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త :

పాలిటెక్నిక్ మొదటి విడత ధృవపత్రాల పరిశీలనకు హాజరు కాలేకపోయిన అభ్యర్థుల కొరకు ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు చివరి విడతలో ధృవపత్రాల పరిశీలన చేపట్టినట్లు శ్రీరాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కొరకు టిఎస్‌పాలిసెట్-2022లో ర్యాంకులు సాధించి మొదటి విడతలో ధృవపత్రాల పరిశ్శలనకు హాజరు కాలేని వారు ఈ నెల 1 నుండి 3 వరకు ధృవపత్రాల పరిశీలనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పోడు భూములకు హక్కులు కల్పించండి

- 30 ఏళ్లుగా సాగు చేసుకుంటే ఫారెస్ట్ సార్లు అడ్డుకుంటున్నారు
- హక్కులు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యం
- మరిమడ్లలో అధికారులకు-మహిళల మధ్య వాగ్వావాదం
- తహసీల్దార్ నచ్చజెప్పడంతో శాంతించిన దళిత మహిళలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** 30 ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటూ పంటు వేసుకుంటున్నాం. ఒక్కసారి తాము వేసిన పంటలను ధ్వంసం చేసి మొక్కలు పెట్టెందుకు ఫారెస్ట్ అధికారులు వచ్చి తాము వేసిన పంటలు నాశనం చేసి,మమల్ని ఇబ్బందులకు గురిస్తే ఆత్మహత్యలే శరమణ్యమని దళిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని కొండం చెరువు కింద 102 సర్వే నెంబర్‌లో 40 ఎకరాల భూమిని 40 మంది మహిళలు భూమిని సాగు చేసుకుంటున్నారు. అందులో పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. కాగా ఈ భూమి అటవీ భూములని, ఇతరులకు హక్కు లేదని, వేములవాడ ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ ఎల్లయ్య నేతృత్వంలో అధికారులు, సిబ్బందితో పాటు ఒడిస్సా వచ్చి కూలీల సహాయంతో మొక్కలు నాటే ప్రయత్నం చేయగా దళిత మహిళలు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదాం చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో చందుర్తి సీఐ శ్రీలత ఆధ్వర్యంలో ప్లాంటేషన్ చేసేందుకు బందోబస్తు కల్పించారు. పోలీసుల పహార మధ్య ప్లాంటేషన్







చేస్తుండగా, అందులో కొందరు పురుగు మందు తాగే ప్రయత్నం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సంఘటనలో పోలీసులకు, దళిత మహిళలకు సల్పగాయాలు అయ్యాయి. కలెక్టర్ సంఘటన స్థలానికి వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని మహిళలు డిమాండ్ చేయడంతో తహసీల్దార్ నరేందర్ సంఘటన స్థలానికి వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మహిళలు తిరిగి ప్లాంటేషన్ చేసిన మొక్కలను ధ్వంసం చేశారు. దీంతో తహసీల్దార్ నరేందర్ మరోమారు దళిత మహిళలతో మాట్లాడుతూ ఎస్సీలు అటవీ భూముల్లో 75 ఏళ్ల కబ్జాలో ఉన్నట్లు ఆధారాలు ఉంటే హక్కు కల్పించే వీలుంటందన్నారు. ఎస్టీలు 25 ఏళ్ల కబ్బాలో ఉంటే భూముల పై హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30 ఏళ్లుగా సాగులో ఉన్నట్లు ఆధారాలు తీసుకరావలనీ, అప్పటి వరకు రెండు ఈ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దనీ చెప్పడంతో దళిత మహిళలు శాంతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐలు రమాకాంత్,విజయకుమార్‌తో పాటు హుజురాబాద్,వేములవాడ,సిరిసిల్ల నుంచి ఫారెస్ట్ సిబ్బంది బందోబస్తు చేశారు.

# ఆర్జీ3లో 79శాతం బొగ్గు ఉత్పత్తి : జీయం ఎన్‌వికె

- ఏఎల్‌పిలో ప్రమాదాల నివారణకు సేఫ్టీపై ప్రత్యేక కార్యక్రమం:శ్రీనివాస్

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియా జూలై నెలలో 79 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు, అలాగే అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ప్రమాదాల నివారణకు సేఫ్టీపై ప్రత్యేక కార్యక్రమంను 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్ సోమవారం పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్త ఆర్జీ3,ఏపిఎ జనరల్ మేనేజర్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపిఎ (ఆర్జీ3 ఇంచార్జీ) జీయం ఎన్‌వికె శ్రీనివాన్ మాట్లాడుతూ జూలై నెలలో ఓసిపి1లో 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.61 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 89 శాతం, అలాగే ఓసిపి2లో 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.23 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 68 శాతం, ఆర్జీ3 ఏరియాలో మొత్తం 3.60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 2.84 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 79 శాతం నమోదైందని పేర్కొన్నారు. అలాగే అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో 1.77 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 0.75 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 43 శాతం నమోదైదన్నారు. ఏరియాలో అలాగే ఓబి తొలగింపులో భాగంగా కంపెనీ షవల్స్, (ప్రైవేట్ కంపెనీ) ఓసిపి1,2లోని ప్రైవేట్ కంపెనీల్లో మొత్తం 26.50 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 11.73 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 44 శాతం నమోదైందన్నారు. ఈ నెలలో 3.71 లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గాన రవాణా చేయడం జరిగిందని పేర్కొన్నారు. (సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డులకు 2696 మంది కార్మికుల దరఖాస్తు చేసుకోగా 2696 మందికి కార్డులను జారీ చేయడం జరిగిందని, (హెచ్‌బిఎల్ఆర్ఎస్)స్కీం ద్వారా కార్మికులు ఇంటి రుణంపై వడ్డీకి 979 మంది దరఖాస్తు చేసుకోగా 835 మందికి వారి ఖాతాల జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ప్రథమంగా రక్షణ సూత్రాలను ప్రతి క్షణం పాటిస్తూ కలిసి కట్టుగా పని చేస్తున్న లక్ష్యాలను చేరుకుంటూ ముందుకెళ్లడం జరుగుతందని అన్నారు. కానీ జూలై నెలలో ఏప్పుడు వర్షకాలంలో పడని వర్షాం భారం భారం నమోదైందని దీంతో ఈ నెలలో అనుకున్న బొగ్గు ఉత్పత్తిని సాధిచడంలో వెనుకంజలో ఉడటం బాధకరమని దీనిని మునుముందు అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా సాధించి ఈ నెలలో తగ్గిన ఉత్పత్తిని పుడ్చుతూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. అదే విధంగా గతంలో ఎన్నడు కూడా నమోదు కానీ భారీ వర్షం పాతం ఈ జూలై నెలలో నమోదైందని దీంతో ఏఎల్‌పి, ఓసిపి1,2లల్లో భారీగా నీరు చేరిందని దీనిని భారీ పంపులను ఏర్పాటు చేసి బయటకి తోడటంకు నిత్యం ప్రత్యేక విభాగంతో ప్రత్యేకంగా విధులు నిర్వహింస్తున్నామని అన్నారు. అలాగే అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుట్‌లో గతంలో జరిగిన ప్రమాదాలను మళ్ళీ పునరవృత్తం కాకుండా తక్షణ చర్యల్లో భాగంగా ఈ నెలలో ప్రత్యేకంగా 15 రోజుల పాటు సేఫ్టీ కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఇటీవలే ఉద్యోగంలో చేరిన వారికి అలాగే ప్రమాదాలు జరుగకుండా ముందుగా గుర్తించడంకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను ప్రతి కార్మికునికి తెలిసే విధంగా అవగహనలు కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన పలు జగ్రత్తలను వివరచడంకు ప్రత్యేకంగా ఏఎల్‌పిలోని అన్ని విభాగాల్లోని కార్మికులతో పాటు సబంధిత సూపర్‌వైజర్లతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఫైనాన్స్ ఏజీయం పి.శ్రీనివాసులు, సివిల్ ఏజీయం సిహెచ్ రామకృష్ణ, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పోద్దార్, ఐఈడి డిజియం కె. చంద్రశేఖర్, డివైపిఎంలు కావురి మారుతి, రవీందర్ రెడ్డిలు, కోఆర్డినేటర్ లక్ష్మణ్ తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 61శాతం బొగ్గు ఉత్పత్తి

- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో జులై మాసంలో 6,22,500 టన్నులకు గాను 3,77,136 టన్నులతో 61శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం టి.వెంకటేశ్వర్ రావు తెలిపారు. సోమవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జులై మాసపు బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఈ నెలలో వకీలుపల్లి గనిలో ఆశాజనకమైన ఉత్పత్తి సాధించడం



జరిగిందని, ఎల్‌హెచ్‌డి యంత్రాల ద్వారా 106శాతంతో గనిలో 87శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. అలాగే స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆర్జీ 2 ఏరియాకు 5500 జాతీయ జెండాలను కేటాయించడం జరిగిందని, వాటిని ప్రతీ ఒక్కరి ఇంటిపై ఎగురవేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, అఫీషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమీ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

# బిజెపి, టిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగతాం

- 9 నుంచి మాజీ ఎంపి పొన్నం పాదయాత్ర

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆగస్టు 9 నుంచి 17 వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలోని నాయకులతో పాదయాత్రపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలం కేంద్రంలోని పెద్దమ్మ చౌరస్తా నుంచి పాదయాత్ర ప్రారంభమై హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఈ పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ పాదయాత్ర ఏడు నియోజకవర్గాలు, మూడు జిల్లాల్లో కొనసాగుతుందని, ప్రతి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో చేపట్టిన ఏ ఉద్యమమైనా విజయవంతం అయ్యిందని, ఈ పాదయాత్ర కూడా ఈ పాదయాత్ర కూడా విజయవంతమవుతందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజలు తినే ధాన్యం గింజను మొదలుకుని పెట్రోల్ డిజిల్ గ్యాస్, నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి పేరుతో దోచుకుంటుందని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా అక్రమంగా కేసులు నమోదు చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. దేశంలోని 70 శాతం ప్రజల సంపాదన కేవలం ఇద్దరు బడా వ్యాపారులకు దోచిపెడుతూ పేద ప్రజల నోట్లో మట్టికొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని, వారి ఆకాంక్షల మేరకే తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని ఈ సంధర్భంగా గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మిడ్‌మానేరు, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టుల భూ నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయడం లేదో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో వక్ఫ్‌బోర్డు ఆస్తుల అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ఎండగడతామని అన్నారు. దేశంలోని ప్రజలు సంతోషంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతైనా ఉందని, ఈ విషయాన్ని ప్రజలకు పాదయాత్రలో వివరిస్తానని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో 125 కిలోమీటర్లు తిరిగి ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, బల్మూరి వెంకట్, నాగుల సత్యనారాయణ గౌడ్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుణాత్మక విద్య పెంపొందించేందుకు తొలిమెట్టు

- సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి దేవేందర్‌రెడ్డి

**వెల్గటూర్, ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయిలో సరియైన మౌళిక భాషా గణిత సామర్థ్యాలు సాధించి తద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు తొలిమెట్టు దోహదపడుతుందని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తొలిమెట్టుపై వెల్గటూర్‌లో ఉపాధ్యాయులకు జరుగుతున్న తొలివిడత శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది వారిలో తరగతికి తగిన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఐదు రోజుల బోధన అనంతరం వారాంతపు పరీక్షల నిర్వహణ వల్ల ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో లోపాలు గమనిస్తూ తద్వారా వాటిని సరిదిద్ది లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. ఆయా తరగతులు సబ్జెక్టుల సెలబస్ ప్రకారమే ఈ బోధన సాగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తగిన పాఠ్యప్రణాళికలు రూపొందించుకొని అభ్యసన సామర్థ్యాలను సాధించేలా అంకితభావంతో కృషిచేయాలని సూచించారు. మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, కోర్సు డైరెక్టర్ ఎం.లచ్చయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, రిసోర్స్ పర్సన్ శ్రీదేవి, కుమారస్వామి, సంపత్, రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేది(ఇ)ంటి కళ, నెరవేరిన వేళా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




సిరిసిల్ల మున్సిపల్ పరిది లోని నిరుపేదల ఇంటి కళ నెరవేరిన వేళా అని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. 400 మంది లబ్ధిదారులకు సినారే కళ మందిరంలో సోమవారం ఇంటి నెంబర్ కేటాయించిన పట్టాను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిలో మొదటి విడతగా వికలాంగులు, వృద్ధులను ఎంపిక చేసి వారికి బ్లాక్ నెంబర్, ఇంటి నెంబర్ కేటాయించి పట్టాలను అందించడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిత లబ్ధిదారులకు ఇంటి నెంబర్‌లను కేటాయించి అందించడం జరుగుతుందని అన్నారు. కార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో నిరుపేదల కార్మికులు ఉన్నారని వారిని ఎంపిక చేసి వారికి ఇండ్లలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల లిస్టులో పేరు వచ్చి డ్రాలో పేరు రాని లబ్ధిదారులందరికి ప్రభుత్వం పట్టాలను అందించి ఇంటి నిర్మాణానికి కూడా ఆర్థిక సహాయం అందించేల మంత్రి కేటిఆర్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అర్హులైన వారు ఎవ్వరూ కూడా అందోళన చెందకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తహశీల్దార్ విజయ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రభాతవార్త, కాల్వశ్రీరాంపూర్ :



మండలంలోని కూనారం జడ్పీ హౌస్కూల్లో సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్పై సోమవారం నాడు విద్యార్థులకు ఎస్సై రాజవర్ధన్ అవగాహన కల్పించారు. అపరిచితులు అన్నోన్ నెంబర్ నుండి ఫోన్ బ్యాంక్ లావాదేవీలపై మాట్లాడుతూ ఓటిపి అడిగితే చెప్పవద్దని అన్నారు. పొరపాటున చెప్పితే వెంటనే 1930 నంబర్కు ఫోన్ చేసి చెబితే మోసగాళ్ల నుండి తిరిగి డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయం గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికల పట్ల మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీటీంకు 181 ఫోన్ నెంబర్ కు దయచేసి వెంటనే స్పందించి చర్యలు తీసుకొని రక్షణ కల్పించే అవకాశాన్ని పొందాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొంకన విజయ మొగిలి, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి, రాయమల్లు, ఏఎంసీ చైర్మన్ సుజాత రవి, హెచ్ఎం శ్రీనివాస్, ఏఎస్ఐ రఘు, హెడ్ కానిస్టేబుల్ ఆనందం, సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణలక్ష్మి

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు 27,03,134 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక లక్ష నూట పదహారు రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. గ్రామాలకు గ్రామ పంచాయితి భవనాలను మంజూరు చేయించారని అన్నారు. కుల సంఘ భవనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు పొనుగోటి క్రిష్ణరావు, సహాకార బ్యాంకు చైర్మెన్ రాజనర్సింగరావు, తహసీల్దార్ స్వర్ణలత సర్పంచ్‌లు ఎగుర్ల తిరుపతి, పిల్లి మల్లేశం, పాల్గోన్నారు.

# వరద నష్టం నివేదికలను తక్షణమే తయారు చేయండి

**- మిషన్‌భగీరథ అధికారులపై అగ్రహాం**

**- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా మంథని డివిజన్‌లో నష్టపోయిన పంటల వివరాలు ఆస్థుల వివరాలను సంబంధిత అధికారులు తక్షణమే నివేదికనలు తయారు చేయాలని మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదల సమయంలో గోదావరి తీరం వ వెంబడి అదేవిధంగా బొక్కల వాగు తీరం వెంబడి నష్టపోయిన వాటి వివరాలు, మంథని పట్టణంలో నష్టపోయిన వాటి వివరాలు శాఖల వారీగా పూర్తి నివేదికలను క్షేత్ర స్థాయిలో తయారు చేయాలని ఆయన అన్నారు. తయారు చేసిన నివేదికలను తాను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లటంతో పాటు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకస్తానని ఆయన తెలిపారు. మంథని మండలం, రామగిరి మండలంలో గోదావరి వదరలతో అనేక గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని వీటిలో వ్యవసాయ శాఖ పరంగా ఒక్క మంథని మండలంలోనే 50ఎకరాల వరి, 985 ఎకరాల పత్తి పంట తీవ్రంగా నష్టపోయిందని అదేవిధంగా 40ఎకరాల్లో ఇసుకమేటలు వేశాయని అధికారులు అంచనాలు వేశారని అదేవిధంగా రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో కూడ పంట నష్టం జరిగిందన్నారు. వీటితో పాటు 332 ట్రాన్స్‌ఫార్మర్లు, 192 విద్యుత్‌స్థంబాలు పూర్తిగా నష్టపోయాయని వీటితో పాటు రామగిరి మండలంలో మరిన్ని తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. రెండు మండలాల్లో కలిపి 2,040 ఇండ్లు దెబ్బతిన్నాయని, మరికొన్ని పూర్తిగా డ్యామేజ్ అయినట్లు అధికారులు తమ దృష్టికి తీసుకవచ్చారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి నివేదికను తయారు చేయాలని ఆయన కోరారు. నివేదికను మున్సిపల్ కమీషనర్ వార్డుల వారిగా సిద్ధం చేయాలన్నారు. ఉప్పట్ల లిప్టు ఇరిగేషన్‌కు రూ.84లక్షలు వెచ్చిస్తే తిరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు ఇచ్చిన నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానని ఆయన తెలిపారు. ఇరిగేషన్ అధికారులు మంథని పట్టణంలోని బొక్కల వాగుపైన నిర్మించిన చెక్‌డ్యాం మూలంగా పట్టణం లోనికి వరదనీరు వచ్చి చేరిందని దీనిపైన సమగ్రంగా విచారణ చేపట్టాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పెండింగ్‌లో పెట్టకుండా పూర్తిచేయాలని రోడ్లను తవ్వి వదిలేయకుండా వాటిని పూడ్చాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్నారు. సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి , ట్రాన్స్‌కో డిఇ తిరుపతి, పిఆర్ ఈఈ, ఇరిగేషన్ డ డిఈ రమేశ్, ఆర్‌అండ్‌బి ఈఈ, మిషన్ భగీరథ డిఈ, తాహసీల్దార్ బండి ప్రకాశ్, మంథని ఏవో అనూష, మున్సిపల్ కమీషనర్ శారద, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డేంజర్‌గా మారుతున్న డెంగ్యూ

**నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: అరుకాల ప్రసాద్**

రామగిరి-ప్రభాతవార్త

ఇటీవలే భారీగా కురిసిన వర్షాలతో పాటు సెంటీనరీకాలనీల్లో గల చెత్త కుండీల వద్ద పందుల సంచారంతో సీజనల్ వ్యాధులతో పాటు ప్రస్తుతం టైఫాయిడ్ మలేరియా జ్వరాలు అలాగే డెంగ్యూ వ్యాప్తి చెంది డేంజర్‌గా మారే అవకాశం ఉన్నదని సింగరేణి యాజమాన్యం నివారణపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని బిఎంఎస్ ఆర్జీ3 ఏరియా ఉపా ధ్యక్షులు అరుకాల ప్రసాద్ సోమవారం డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలో గల సింగరేణి కార్మికులు నివసించే క్వార్టర్ల లైన్లలో ఏర్పాటు చేసిన తదితర ప్రాంతాల్లో నిత్యం పదుల సంఖ్యాలో పందుల సంచారం పెరుగుతుందని, దానికి తోడే ఇటీవలే భారీ స్థాయిలో కురిసిన వర్షాంతో సీజనల్ వ్యాధులతో పాటు టైఫాయిడ్ మలేరియా జ్వరాలు



అలాగే డెంగ్యూ వ్యాప్తి చేందే అవకాశం ఎక్కువగా ఉన్నదని దానికి నిదర్శనమే రెండు రోజుల క్రితమే ఓ కార్మికుని కూతురుకు, అలాగే పరిసరా ప్రాంతాల్లో నివసించే పలువురు కార్మికుల కుటుంబ సభ్యులకు డెంగ్యూ పాజిటివ్‌ఆ నిర్ధారనైందని కానీ యాజమాన్యం నివారణ చర్యలు తీసుకోకుండా కాలనీల్లో ఏర్పాటు చేసిన చెత్త కుండీల వద్ద శుభ్రతను కరువైతుందని, అదే విధంగా డ్రైనేజీల్లో పరిసరా ప్రాంతాల్లో బ్లీచింగ్, దోమల నివారణ ఫౌండర్ శానిటైషన్ పూర్తి



స్థాయిలో నిర్వహించకుండా ఆర్జీ3 యాజమాన్యం ప్రేక్షక పాత్రను పోషి స్తోందని సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆర్జీ3, ఏపిఎ ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ ఆరోపించారు. అదే విధంగా సెంటీనరీ కాలనీలో గల డిస్పెన్సరీలో డెంగ్యూ, నిర్వహించేందుకు పరీకాలను ఏర్పాటు చేయ్యాలని, కాలనీల్లో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి కార్మికులకు శుభ్రమైనా నీరును అంది ంచాలని, అదే విధంగా కార్మికుల లైన్లలో, గనుల మీదా హెల్త్ అధికారి సంమక్షంలో అవగహనలు కల్పించే విధంగా కార్యక్రమాలు చేప్పాట్టాలని బిఎంఎస్ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ప్రజావాణిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు**

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విలీన గ్రామాల ప్రజల సమస్యల గురించి ప్రతి సోమవారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ప్రజలు వారి వార్డులోని సమస్యలను సానిటేషన్ పరంగా గానీ, వీధి దీపాల పరంగా గానీ, నీటి సమస్యలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా అర్జీల రూపంలో అధికారులకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి కృషిచేసామన్నారు. అదేవిధంగా ప్రతి మంగళ వారం, గురువారం, శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగిందని, రెవెన్యూ మేళాలో కూడా ప్రజలు వారి సమస్యలు తెలియజేసి వారి సమస్యలు పరిష్క రించుకోవాలని, ఇంటి నెంబర్ వచ్చి ఆన్‌లైన్‌లో ఎంట్రీ కాకున్నా, పేరు మార్పిడి జరిగి ఆన్‌లైన్‌లో నమోదు కాకున్నా, ఇంటి




కొలతలలో హెచ్చు తగ్గులు ఉండి ఇంటికి ఎక్కువ టాక్స్ వచ్చినా, ఇంటి నెంబర్‌లో పేరు తప్పు ఉన్నా మరి కొత్త ఇంటి నెంబర్ మరియు పేరు మార్పిడి కావాలన్నా, మరి ఏ ఇతర సమస్యలు ఉన్నా ప్రజలు రెవెన్యూ మేళాలలో గానీ సంబంధిత మున్సిపల్ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారి సమస్యలు వెంటనే పరిష్క రించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు, కౌన్సిలర్లు, మేనేజర్ సంపత్‌రెడ్డి, ఇంచార్జి ఆర్ఐ విజయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు కవచహిత అభిషేక బిలువ అర్చన

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ సప్తహ ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ స్వామివారికి



పంచముఖి హనుమాన్ కవచ సహిత అభిషేక బిలువ అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమంతో పాటు మూలవిరాట్‌కి అలంకరణ జరిపి అభిషేకాలను నిర్వహించారు. అంతేకాకుండా శ్రీ వెంకటేశ్వర స్వామివారికి నారాయణ ఉప నిషత్ సహిత అర్చన, శ్రీ అమ్మవారికి అభిషేకార్చన,అండాల్ అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు పాల్గొన్నారు.

**- అంజన్న దర్శనానికి భక్తుల రద్దీ...**

శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం కొండగట్టు అంజన్న ఆలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రమాద బాధితుడికి నిత్యవసర వస్తువులు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన వేల్పుల రవి ఇటీవల హార్వేస్టర్ ప్రమాదంలో ఎడమ కాలుని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు



పడుతుండగాకరీంనగర్ జిల్లా జనతా జవాన్ ఆర్మీ ఫౌండేషన్ స్పందించి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ మేరకు సోమవారం బాధితుడు రవి ఇంటి వద్దకు వెళ్ళి ఫౌండేషన్ తరపున ఐదువేల విలువ గల నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల ఇంఛార్జీ కీసరి గణేష్, బిజెపి నాయకులు కెల్లెటి రమేష్, చిట్టెం సుదర్శన్, నాయకులు నాగుల జగత్, సాగర్, కాషావేణి శ్రీనివాస్, మనోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దళిత కుటుంబం ఆర్థికంగా ఎదగాలి

**-- ఎంపిపి ఉమ్మెత్తల సరోజన**

శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణలో ప్రతి దళిత కుటుంబం ఆర్థికంగా ఎదిగి లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెట్టి దళిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ఎంపిపి ఉమ్మెత్తల సరోజన అన్నారు. సోమవారం దళిత బంధు ద్వారా మంజూరైనా దుకాణాన్ని ఎంపిపి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి సరోజన మాట్లాడుతూ... హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన బోడ మౌనిక అనే మహిళకు దళిత బంధు పథకం ప్రభుత్వం మంజూరు చేయడంతో కొత్తగట్టు గ్రామంలో లేడీస్ ఎంపోరియం దుకాణాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకిరాల కిషన్ రావు, ఉప సర్పంచ్ బోడ సంపత్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేయాలి

**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి**

శంకరపట్నం, ప్రభాత వార్త:

ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం కావాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్‌ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం కావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ మహాలక్ష్మి టెంపుల్‌లో కలిశారు. వెంకట్ రెడ్డితో పాటు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివెళ్ళి సమ్మిరెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజిరెడ్డి లు పాల్గొన్నారు.



## చల్మెడలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

స్థానిక చల్మెడ ఆనంద రావు ఆసుపత్రిలో సోమవారం తల్లిపాల



వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చిన్న పిల్లల వైద్య విభాగ అధిపతి డాక్టర్ నరసింహ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ రమ్య, డాక్టర్ రాజమౌళిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవం పురస్కరించుకొని ఈనెల 1 నుండి 7వ తేది వరకు చల్మెడ ఆసుపత్రిలో వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. పిల్లలకు ముర్రుపాలు పట్టించడం వల్ల శరీర ఆరోగ్య రక్షణకు, పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే జీర్ణ వ్యవస్థ క్రమంగా మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిపాలను తప్పనిసరిగా సంవత్సరం పాటు పిల్లలకు పట్టించడం వల్లే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భవతులైన మహిళలు, పీజీ వైద్య విద్యార్థులు, యూజీ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సారంగంను పరామర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ పొనగంటి



సారంగం ఇటీవల పాము కాటుతో స్వల్ప అస్వస్థతకు గురై కోలుకున్నారు. సోమవారం ఆయన ఇంటికి వెళ్ళి హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, కౌన్సిలర్ శ్రీపతి నరేష్ పాల్గొన్నారు.

## నేరుగా వరి విత్తే విధానం పరిశీలించిన ఏఈవో రాంప్రసాద్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నేరుగా వరి పంట విత్తే



పద్ధతి, పిఎస్‌బి వేసిన పంట పొలాలను గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి తోట రాంప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరుగా విత్తే పద్ధతి వలన రైతులకు పంట ఖర్చుతో పాటు పంట కాలం ఆదా అవుతుందని, అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో వ్యవసాయ భూములలో డిఏపి అధికంగా వినియోగించడం వలన భాస్వారం నిలువలు భూములలో అధికంగా ఉండి లభ్యం కానీ రూపంలోకి మారుతుందని కావున వాటిని లభ్యం అయ్యే రూపంలోకి మార్చడానికి పిఎస్‌బి బాక్టీరియా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నేరేళ్ళ వెంకటేశ్వర్లు, ముకుంద సతీష్, అశోక్ పాల్గొన్నారు.

## హోల్‌సేల్ కూరగాయాల వ్యాపారులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్



కార్యాలయంలో మార్కెట్‌లో హోల్ సేల్ కూరగాయలు, అమ్మే వ్యాపారులతో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె. సమ్మయ్య, డిప్యూటి డైరెక్టర్ మార్కెటింగ్ శాఖ పద్మావతి, మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, ఎస్ఐ యూనిస్, వ్యాపారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

సోమవారం మండల కేంద్రంలోని బొమ్మకల్, దర్గేడ్ గ్రామాల్లోని పలు ప్రభుత్వ హాస్టళ్ళను కరీంనగర్ రూరల్ తహశీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపిడివో గెట్టి సంపత్‌లు తనిఖీలు చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను నిషితంగా పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఆహార పదార్థాలను వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, ఎప్పటికప్పుడు బియ్యాన్ని, ముడిసరుకులను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా వార్డెన్లు కూడా ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా హాబీబ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎండి. హబీబ్ పాషా ఎన్నికయ్యారు. ఇతను ఈ పదవిలో రెండు ఏండ్ల పాటు కొనసాగనున్నారు. ఉపాధ్యక్షుడిగా నేరేళ్ళ రంజీత్, కోశాధికారిగా బి. రంజీత్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటిని ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆటో యూనియన్ పటిష్టతకు, సభ్యుల సంక్షేమం కోసం పాటుపడతానని నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు హాబీబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆండాళ్ గోదాదేవి తిరునక్షత్ర మహోత్సవం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ఉదయం శ్రావణ శుక్ల చవితి సందర్భంగా ఆండాళ్ గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు బి.గోపాలచారి, బి.నవీన్‌చారి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవేణుగోపాలస్వామి సన్నిధిలో నిత్య కార్యక్రమాలు, నివేదనలు, నిత్యహోమం, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థగోష్టి నిర్వహించిన తర్వాత గోదాదేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. ప్రతి సంవత్సరం కర్కాటక సంక్రమణంలో పూర్వ ఫల్గుణి(పుబ్బ) నక్షత్రం రోజున నిర్వహించే గోదాదేవి అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా గోదాదేవి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవమూర్తుల వద్ద ముందుగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించిన తర్వాత ప్రత్యేక అభిషేకం(తిరుమంజనం) నూతన వస్త్రధారణ నిర్వహించారు. అనంతరం నాలాయిర సేవాకాలం, లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన, ప్రత్యేక ప్రసాద నివేదనలు, తీర్థగోష్టి, ప్రసాదవినియోగం నిర్వహించారు. గోదాగోష్టి, వికాస తరంగిణికి చెందిన మహిళా భక్తులు "గోదాహారతి....మాతాహారతి..." అనే గీతాన్ని ఆలపించి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నందికిషన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారి బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు మేగి నర్సయ్య, బొమ్మకంటి రవీందర్ గుప్తా, డాక్టర్ ధర్మయ్య, రాములు, గోదాగోష్టి వికాస తరంగిణి మహిళా ప్రతినిధులు ముప్పవరం ఉదయ, బొమ్మకంటి రమ్య, బొమ్మకంటి విజయ భూలక్ష్మి, శ్రీరమణి, మంగ తయారు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా యాదవ యూత్ నూతన కమిటీ ఎన్నిక

### - యూత్ అధ్యక్షుడిగా మహేష్ యాదవ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా యాదవ యూత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా యాదవ యూత్ అధ్యక్షునిగా కాశవేని మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బోనాల రమేష్, దొంతుల ఆంజనేయులు, నీలం విజయ్, సంతోష్, ప్రధాన కార్యదర్శిగా మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులుగా మోతే మహేష్ యాదవ్, కోశాధికారిగా గంగుల ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా నూనె శ్రీనివాస్ , సహాయ కార్యదర్శిలుగా నవీన్ కుమార్, మల్లేశం, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా వట్టెముల రాజు, వెంకటేష్, ప్రశాంత్, శ్రీకాంత్‌లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ జిల్లా యాదవ సంఘం బలోపేతానికి యూత్ నాయకులు కృషిచేయాలన్నారు. యాదవులకు ఏ ఆపద ఉన్న ముందుండాలని యువతకు సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హరితహారంలో విరివిగా ఈత మొక్కలు నాటండి

### - ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** హరితహారంలో భాగంగా విరివిగా ఈత మొక్కలు నాటాలని ఎక్సైజ్ సీఐ యంపిఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గౌడ సోదరులు రెండు వేల ఈత మొక్కలను సొసైటీ భూమిలో సోమవారం నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ యంపిఆర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ ఎనిమిదవ విడత హరితహారంలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గంలో ఈత మొక్కలను పెంచడం కొరకు మంత్రి కేటిఆర్ సహకారంతో హైదరాబాద్ శివారు బాద్షపేట్ హెచ్ఎండిఎ నర్సరీ నుండి 55 వేల ఈత మొక్కలను గౌడ సోదరుల వినతి మేరకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈత మొక్కలు సంవత్సర కాలం నుండి మూడు సంవత్సరాల వయస్సు కలిగినవి అని, వీటిని నాటిన మూడు నుంచి నాలుగు సంవత్సరాల్లో గీతకు వస్తాయని తెలిపారు. గీత సహకార సంఘాల ఆధ్వర్యంలో చెరువు కట్టలపై, కాలువల గట్లపై మరియు గీత సహకార సంఘాల భూములలో గౌడ సోదరులు పెంచాలని కోరారు. మొక్కలు అందించడం పట్ల మంత్రి కేటిఆర్‌కు గౌడ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సాగౌడ్, గౌడ సోదరులు, మహేష్, స్వామి, వెంకటస్వామి, నారాయణగౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## రచయిత వాసరవేణి పర్శరాములకు ఘన సత్కారం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వాసరవేణి పర్శరాములును ఎల్లారెడ్డిపేట తెవిరసం ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ జిల్లాలోని 9 రచయితల సంఘాలు కలిసి జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు అందించిన పదివికి తప్పనిసరిగా న్యాయం చేస్తానన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లాలో 13 మండలాలకు కార్యవర్గ కమిటీలు వేసి జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రికార్డు కాని అంశాలు ఎన్నో ఉన్నాయని వాటిని వెలుగులోకి తెస్తామని, రచయితల సంక్షేమంపై దృష్టిపెడతామని, జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, భాషా విషయాలపై అధ్యయనం చేసి సాహిత్య పుస్తకాలు ప్రచురిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రచయితల దుంపెన, కట్ల శ్రీనివాస్, రమేష్, గంప నాగేంద్రం, నీలం ప్రవీణ్, గజభింకార్ అజయ్, ఎండీ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**ధర్మపురి, ప్రభాతవార్త :** శ్రావణమాసం సోమవారం పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో శివునికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బాలమల్లుపల్లె గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, టిఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, వీరారెడ్డి, యాద మల్లేశం, గోవర్ధన్, నల్లవేణి నర్సయ్య, కస్తూరి నారాయణరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ మహిళలకు కుర్చీలు అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామ మదర్ థెరిస్సా సీనియర్ సిటిజన్స్ మహిళా ఫోరంకు 75 కుర్చీలను ఫస్ట్ ఫైనాన్స్ మేనేజర్, సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల నాగరాజు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ మహిళలకు ఫస్ట్ ఫైనాన్స్ వారు కుర్చీలు అందించడం అభినందనీయమన్నారు. సీనియర్ సిటిజెన్ ఫోరం తరపున ఫస్ట్ ఫైనాన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఫోరంను నడిపిస్తున్న జక్కుల రవీందర్, జక్కుల నాగరాజుకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.



## సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

**చందుర్తి, ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవుతుండగా, మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు చందుర్తి మండలంలోని కస్తూర్బా, ఎస్సీ సాంఘీక బాలుర వసతి గృహాలను సోమవారం జిల్లా మత్స్యశాఖ అధికారి (మండల ప్రత్యేకాధికారి) శివ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం, భోజనానికి ఉపయోగిస్తున్న వస్తువులు, కిచెన్ షెడ్‌లో శుభ్రత తదితర వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహం అద్దెభవనంలో కొనసాగడంతో మరో భవనంలోకి మార్పుటకు సన్నాహాలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని హాస్టల్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఇంచార్జి తహసీల్దార్ గోపాల్, నాయకులు భైరగోని రమేష్, బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీను, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే..

* సీపీఎం నాయకుల డిమాండ్
* వార్త కథనానికి స్పందన





స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త

సోమవారం వార్త పత్రికలో కబ్జా చేసేయ్... బోర్డు పాతేయ్..! వచ్చిన కథనానికి స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో గల సర్వే నెం. 72లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని, రియలేస్టేట్ కబ్జాదారుల నుంచి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పేదలు నివాసం ఉండడానికి గుంటెడు జాగా అడుకుంటే ఆగమేఘాల మీద స్పందించి పోలీస్ లాఠీచార్జీలు చేసి, జైలుకు పంపే అధికారులు, పెద్దలు కబ్జా చేసిన కోట్ల రూపాయల ఖరీదు చేసే స్థలం పట్ల పట్టనట్లు వ్యవహరించడం వెనుక రహస్య ఏమిటో ప్రజలకు తెలియంది కాదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, బండి దత్రాతి, అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.గంగన్న ఉన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న టీఆర్ఎస్

ఆదిలాబాద్, ప్రభాతవార్త



నియోజక వర్గంలో వికటించి భోజన ఘటన మరువక ముందే మరో ఘటన పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిలు వుటద్దమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు.బేల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థినులు భోజనం తిని ఆరోగ్యం వికటించిది, వారందరిని ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. ఈవిషయం తెలుసుకున్న పాయల శంకర్ అక్కడికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెలలోనే ఆదిలాబాద్ హాస్టల్‌లో పదుల సంఖ్యలో విద్యార్థినులు కలుషిత ఆహారంతిని ఆస్పత్రి పాలయ్యారని, ఆ ఘటన మరువక ముందే మరో సంఘటన జరగడం విచారకరమని, ఇది పాలకుల నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముకుంద్‌రావు, రాము ఉన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు ఎంపీ సోయం బాపురావు మద్దతు

నేరడిగొండ, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏల నిరవేదిక సమ్మెకు జిల్లా పార్లమెంట్ సభ్యులు సోయంబాపురావు సోమ వారం పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న నిరవేదిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ తరపున మేము పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత, పే స్కేల్, ప్రమోషన్లు, 55 ఏళ్ల దాటిన వీఆర్ఏలకు వాలంటీర్ రిటైర్మెంట్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీని పగడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని పగడ్బందీగాచేపట్టాలని జడ్పిటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీలో సుమారు 391 యూనిట్ల పంపిణీ ఉంటుందని, దానికి సంబంధించిన డీడీలను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లికార్జున్, ఎంపిడిఓ శశికళ, పలు గ్రామాల యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్కో టోకియా బాధిత రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతి

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త



ఇఫ్కో టోకియా ఇన్సూరెన్స్ కంపెనీకి సోయాబీన్ పంటకు సంబంధించిన ప్రీమియం చెల్లించి నష్టపరిహారం అందని రైతులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిశారు.టీఆర్ఎస్ పార్టీ జిల్లా రైతు నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో పలువురు బాధిత రైతులు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి ఇఫ్కో టోకియా ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన ప్రతినిధులు వారం రోజుల్లోగా ఆదిలాబాద్‌కు రప్పించాలని అగ్రికల్చర్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా నుంచి 9600 రైతులు ఇఫ్కో టోకియా ఇన్సూ రెన్స్ కంపెనీకి సోయ పంట నష్టపరిహారం కోసం గతంలో ప్రీమియం చెల్లించారని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతులు ఉన్నారు.

## జీవన ఎరువుల వాడకంపై రైతులు అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్, జగన్నాథ్‌పూర్ గ్రామంలో వ్యవసాయాధికారులు రైతుల పంటల పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి జీవన ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఎకరానికి 2 కిలోల జీవన ఎరువుని 100-200 కిలోల పశువుల ఎరువుకి కలిపి చల్లుకోవాలని, రైతులు డీఏపిని మళ్లీ మళ్లీ వేయడం వల్ల ఎక్కువ అయిన భాస్వరం భూమిలో లభ్యం కాని రూపంలో మారుతుందన్నారు. ఈసారి డీఏపి బస్తా స్థానంలో ఫాస్ఫరస్ సాల్యుబులైసింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బి) ఉపయోగిస్తే భూమిలో నిల్వ గల భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఒక బస్తా డీఏపి రూ. 135, పీఎస్‌బి ధర కేలవం రూ. 100 ఉంటుందని అలాగే డ్రమ్ సీడర్ ఉపయోగించి వరిసాగు చేస్తే కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. అలాగే పచ్చిరొట్టె ఎరువులు జనుము, జీలుగ సాగు చేస్తే వరివేసే సమయంలో కలియ దున్నితే మంచి లాభాలు ఉంటాయని సూచించారు. అలాగే ఎరువులు వాడటంపై అవగాహన కల్పించి, రైతులు వరిని వెదజల్లే పద్ధతిలో సాగుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంట ఏఈఓలు యువరాణి, శైలేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని సాంగ్వి, లక్ష్మీపూర్, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్దన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచుల,లక్ష్మీ రాములు, విఠల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్

జైనథ్, ప్రభాతవార్త

వీఆర్ఏలు గత ఎనిమిది రోజులుగా ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం సిగ్గు చేటైన విషయమని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రగతి భవన్‌లో వంటవార్పు చేసైనా పరిష్కరించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మ్యాన సురేష్, జైనథ్ మండల కన్వీనర్ రావుల పొచ్చన్న, బీఎస్పీ నాయకులు శివకుమార్, కాంగ్రెస్ నాయకులు సర్పరాజ్‌లు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓకు ఘన సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త

ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఆదివాసీ సేన ఆధ్వర్యంలో కుమురంభీం జిల్లా ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కొట్నాక గణపతి ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి, ఏపీవో (పీటీజీ) ఆత్రం భాస్కర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు పీఓతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, గిరిజన గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థిసేన , ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందూర్, దత్తు, ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కాత్లే బుచ్చన్న పాల్గొన్నారు.



## కళాకారులకు సర్టిఫికెట్ల ప్రధానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

ఇండియన్ మోక్షిత డాన్స్ అకాడమి చెందిన కళాకారులకు ఆదివారం హైదరాబాద్‌లోని పీవి నర్సింహరావు కళానిలయం ఆధ్వర్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ పాటిస్పేషన్ సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సంగీత నృత్య చిత్రలేఖనం కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కీర్తన, హారిక, బిలవేణి ప్రవిణ్యా, దేవునూరి ఆశ్రిత మరియు ఇండియన్ మోక్షిత డాన్స్ అకాడమికి చెందిన కె. శ్వేతలు వారి కళానృత్యాలు ఆకట్టుకున్నారు. వీరికి సినీ నటుడు అలీ చేతుల మీదుగా వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ పాటిస్పేషన్, మెమోంటోలను అందజేశారు. అదే విధంగా డాన్స్‌మాస్టర్ దొంగ్రి సంతోష్‌కు సీవన సాఫల్య -వెండి కిరిట జాతీయ పురస్కారంతో పాటు బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్ అందజేసి తస్కరించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ సంతోష్ మాట్లాడుతూ తమకు సహకరించిన అడిషన్ కలెక్టర్, డీఎల్‌పిఓ రమేష్, ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ వంశీ, కాగజ్‌నగర్ విజేత ఆసుపత్రి డాక్టర్ విద్యాసాగర్, బాలభారతి చైర్మన్ వసీముద్దీన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన మంత్రి



లక్ష్మణచందా,ప్రభాతవార్త

రాష్ట్ర దేవాదాయ న్యాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి సరస్వతి కెనాల్‌కు సోమవారం నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు నుండి నీటిపై పుష్పలను వెదజల్లారు. దీనితో నిర్మల్ జిల్లా సోన్, లక్ష్మణచందా, మామడ, ఖానాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలోరైతులకు సాగునీటి అవసరాలు తీరనున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో కాలువ నీటిపై ఆధారపడి వరినాట్లు వేసే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఒస రాజేశ్వర్, తెరాస పార్టీ జిల్లా కార్యదర్శి అడ్వల రమేష్, తెరాస మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై వీఆర్‌ఏల వంటావార్పు



ముధోల్,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్‌ఏలు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరింది. సోమవారం రోజున వీఆర్‌ఏలు నిరసనలో భాగంగా వంట వార్పు చేశారు. వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. వీఆర్‌ఏల సమ్మెకు తెలుగు రైతు మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హౌజెకర్ ప్రకాష్ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోస్ కాంబ్లీ అవినిష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాహెబ్‌రావు, సాయినాథ్, వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు గంగాధర్, వీఆర్‌ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మ మిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



లక్ష్మణచందా,ప్రభాతవార్త

ప్రాథమిక ఆరగ్య కేంద్రం యొక్క ఉపకేంద్రం అయినటువంటి పార్‌పెల్లి గ్రామంలో మరియు బాబాపూర్ గ్రామంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవి రాకముందే జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు పాటించాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. దీనితో పాటు గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధులు అయినటువంటి బీపి, షుగర్లతో బాధపడుతున్న వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణి చేశారు. తల్లి పాల వారోత్సవాలు కూడా జరిపారు. ఈ కార్యక్రమంలో బాబాపూర్ సర్పంచ్ శ్రీవిద్య, ఎంపిడిఓ శేఖట్, ఎంపివో నసిరుద్దీన్, పంచాయతీ సెక్రటరిలు, ఆరోగ్య కార్యకర్త శివకృష్ణ గౌడ్, వైద్య సిబ్బంది శేషయ్య, రవీందర్, మరియు ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తుగా నాగుల పంచమి



పూజలు చేస్తున్న విద్యార్థులు

ముధోల్, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లని సరస్వతి శిశు మందిర్ అక్షర పాఠశాలలో ముందుస్తుగా నాగుల పంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. పిల్లలు నాగు పుట్టకు , పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆనందంతో నృత్యాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల డైరెక్టర్ జారికోటి సుభాష్ పటేల్, శిశుమందిర్ అకాడమి ఇంచార్జి స్వప్న శర్మ, ప్రధానాచార్యులు సారధి రాజు, అచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త





# శ్రీ జరశంకరునికి ప్రత్యేక శ్రావణ పూజలు

- భారీగా తరలివచ్చిన భక్తులు

ముధోల్, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లో పురాతన దేవాలయమైన శ్రీ జర శంకరునికి శ్రావణమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని శాస్త్రోక్తంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భారీగా తరలివచ్చారు. భక్తుల కోలాహాలంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున మున్నూరుకాపు కాల్వ గల్లీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక భక్తులు కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు.

# ఏకరూప దుస్తుల పంపిణీ

- వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం సర్పంచ్ పి. గంగాధర్

లక్ష్మణచందా, ప్రభాతవార్త

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చామనపల్లి నందు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. అదే కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు పాఠశాలకు విచ్చేసి కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా ప్రతీ విద్యార్థికి పది ఎన్95 మాస్కులు, శానిటైజర్ నా శరీరం, నా నియమాలు అనే ఒక పుస్తకాన్ని అందించి ఏ విధంగా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ పరిగెల గంగాధర్, ఎస్ఎంసి చైర్మన్ సిలారి శ్రీనివాస్, ఎఫ్ఏసిఎస్ డైరెక్టర్ బొమ్మెన మదు, వరల్డ్ విజన్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనుమ్మన్న, కమ్యూనిటి మొగలైజర్ జనార్థన్, కోఆప్షన్ మెంబర్ బొమ్మిన రాజేందర్, ముత్తన్న, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# పిల్లలందరికీ మెరుగైన వైద్య అందించాలి

**- ఎమ్మెల్యే జోగురామన్న**



ఆదిలాబాద్, ప్రభాతవార్త

పిల్లలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు.బేల మండలంలోని కస్తూరిభా బాలికల విద్యాలయంలో సోమవారం ఉదయం ఆహారం వికటించడంతో కొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురుయ్యారు. వారిని వెంటనే ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న రిమ్స్ కు వెళ్లి పిల్లలను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మొట్టు ప్రహ్లాద్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్





ఆదిలాబాద్, ప్రభాతవార్త

కోటిలో ఒకడు కాదు..కోట్లలో ఒకడు అంబేద్కర్ అని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో బుద్దిష్ట్ మైత్రి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శరణం గచ్చామి నాటిక బృందం వారు అంబేద్కర్ జీవిత చరిత్రను నాటిక రూపంలో గొప్పగా చూపించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ బుద్ధిష్ట మైత్రి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరితను జడ్పీ సమావేశ మందిరంలో పెట్టినందుకు ఎంతో సంతోషపడుతున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, సత్యవన్ చిక్టే, రామచందర్ మహాత్మా రాంకిషన్, దత్తయ్య, దయానంద్ పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ



నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కొన్ని సంవత్సరాలుగా సెక్రటరీగా పని చేస్తున్న నర్సారెడ్డి పదోన్నతి పొంది సీనియర్ సెక్రటరీ నుంచి ఈవోగా ఇచ్చోడ మండల బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన నేరడిగొండ మండల సెక్రటరీ నర్సారెడ్డి మళ్లీ బదిలీపై వడూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, అధికారులు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుమారి గ్రామంలో ఆదివారం విద్యుద్ఘాతంతో మృతి చెందిన బిక్క బక్కన్న కుటుంబాన్ని సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని చెప్పారు. అంతేకాకుండా దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## రెండు లారీలు ఢీకొని దహనం



నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుప్టి గ్రామం వద్ద తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కుప్టి జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున 3గంటల సమయంలో రెండు లారీలు ఢీకొన్నాయి. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీని అదే సమయంలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి వెనక ఉన్న లారీ ముందు ఉన్న లారీని ఆకస్మాత్తుగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.వెంటనే ఫైర్ఇంజన్ వచ్చి మంటలను ఆర్పేసింది.

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రజావాణి లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అదికారులు ముందుండాలని తెలిపారు. అదే విధంగా ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ చేపట్టిన సమస్యలు పరిష్కరించేలా కృషిచేయాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణిలో పదికి పైగా అర్జిదారులు దరఖాస్తులు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త





## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

బోథ్,ప్రభాతవార్త

మండలంలోని స్థానిక సాయినగర్ కాలనీలో సోమవారం అభయాంజనేయ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ సురేందర్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు చొరవతో దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, స్పందించి ఆలయానికి నిర్మాణానికి రూ.12లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

విద్య,వైద్యలకే తెలంగాణ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మున్సిపల్ పరిధిలోని 12 న్యూహౌసింగ్ బోర్డులోని జోన్1 ఏరియాలో రూ.16లక్షలతో ప్రైమరీ హెల్త్ సెంటర్ చికిత్స కేంద్ర నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఎమ్మెల్యే జోగురామన్న భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆలోచన స్ఫూర్తితో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఫలితాలు పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, అశోక్ స్వామి, యూనిస్ అక్బానీ, మహిళ పట్టణ అధ్యక్షు కార్యదర్శులు స్వరూప, మమత, వార్డు సభ్యులు తిరుమలేష్ , రుక్మారెడ్డి పాల్గొన్నారు.

## వీఆర్ఓలకు కేటాయించిన శాఖల్లో చేరాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



లాటరీ పద్దతిలో కేటాయించిన శాఖల్లో వీఆర్ఓలు విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన లాటరీ పద్దతిలో వీఆర్ఓల కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారి చేసిన 121 జీవోతో జిల్లాలోని 103 మంది వీఆర్ఓలను లాటరీ ద్వారా పలుశాఖలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, డీఆర్ఓ సురేష్, టెప్రా జిల్లా అధ్యక్షుడు మధూకర్, ఉపాధ్యాక్షుడు రియాజ్‌అలీ, కలెక్టరేట్ ఏఓ రఫత్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

## జడ్పీ వైస్ చైర్మన్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



కుమ్రం భీం జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రైవేటు ఆసుపత్రుల్లో టీఆర్ఎస్ నాయకులు సోమవారం రోగులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, జిల్లా తెరాస మైనార్టీ అధ్యక్షులు జాకీర్ షరీఫ్, కోఆప్షన్ సభ్యులు సుభాన్, బాబా, తెరాస నాయకులు హబీబ్, రాజిక్, శ్రీకాంత్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

విద్యార్థుల చదువుతో పాటు..

# ఆరోగ్యంపైనా దృష్టిసారించాలి

★ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి ★ జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి




పాఠాలు వింటున్న అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, విద్యార్థులతో ముచ్చటిస్తు వివరాలు సేకరిస్తున్న అదనపు కలెక్టర్

జైనూర్,ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తునే వారి ఆరోగ్యంపైన దృష్టిసారించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం మండలంలోని పోచ్చంలొద్ది గ్రామంలో ఉన్న కేజీబివి పాఠశాలను ఆకస్మీకంగా సందర్శించి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతులు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చుని విద్యార్థులకు భోధిస్తున్న తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా అడిషన్ కలెక్టర్ వెంట ఎంపిడిఓ ప్రభుదయ, పాఠశాల ప్రత్యేకాధికారి రేణుక, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## మోడి ఆశ్రమ పాఠశాలలో మేనేజ్‌మెంట్ ఎన్నికలు

కెరమెరి, ప్రభాతవార్త

సోమవారం మంలడంలోని మోడి ఆశ్రమ పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థినులు ప్రత్యేక పద్దతిలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష,ఉపాధ్యాక్ష పదవులకు విద్యార్థినులు పోటీ పడ్డారు. ఎన్నికల నిర్వహణను స్థానిక జడ్పిటిసి సభ్యురాలు పరిశీలించారు. విద్యార్థుల ఓటింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు స్కూల్ మేనేజ్‌మెంట్ విషయంలో విద్యార్థినులకు అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సింగ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పివోను సన్మానించిన ఆదివాసి సేన నాయకులు

తిర్యాని,ప్రభాతవార్త

ఆదివాసీ గ్రామాల్లో విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కుమ్రంభీం జిల్లా ఆదివాసి సేన అధ్యక్షులు కోట్నాక గణపతి ఐటిడిఏ పివో వరుణ్ రెడ్డికి విన్నవించారు.సోమవారం ఊట్నూరు ఐటిడిఏ కార్యాలయంలో పివో వరుణ్ రెడ్డి,ఏపివో (పిటిజి)లను కుమ్రంభీం జిల్లా ఆదివాసి సేన అధ్యక్షులు నాయకులు కలిసి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో,గిరిజన గురుకులం విద్యాలయాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని పివోకు విన్నవించడం జరిగిందన్నారు.అలాగే గిరిజన గురుకులం కళాశాలల్లో సీట్లను పెంచి పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారందరూ ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలని పివోను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రంమంలో ఆదివాసీ సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ దత్తు,ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కాత్లే బుచ్చన్న,సోయం కృష్ణ,నరేష్,కనక తులసిరాం,రాయిసిడాం మహదు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సాహిత్య, సమ్రాట్ అన్నభావుసాఠే జయంతి

జైనూర్,ప్రభాతవార్త

సాహిత్య సమ్రాట్ అన్నభావు సాఠే జయంతి కార్యక్రమాన్ని జైనూర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గణేష్ నగర్ నుండి దుబ్బగూడడా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వమించారు. అన్నభావు సాఠే, ఛత్రపతి శివాశి, కుమ్రం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లురించారు. మహీనయుడి ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రేగుంట కేశవ్‌రావు, బీజేపి నాయకుడు కోట్నాక విజయ్‌కుమార్, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, సినియర్ నాయకుడు మెస్రం అంబాజి, రాష్ట్ర అద్యక్షుడు జాడి రవీందర్, సర్పంచ్‌లు రమాకాంత్, భీంరావు, తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్,ప్రభాతవార్త

సాహితీ సామ్రాట్ అన్నాబాహు సాటే 102 జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జోగు రామన్న ఆయన విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి, నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నా బాహు సాటే రచనల గొప్పతనాన్ని వివరించారు.తన కవితలు నవలలతో సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఫ్లోర్ లీడర్ బండారు సతీష్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బానీ, కౌన్సిలర్లు అశోక్ స్వామి, నర్సింగ్ పాల్గొన్నారు.



## 9న ఛలో ప్రగతిభవన్

● సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ నాయక్

కెరమెరి,ప్రభాతవార్త

పోడు వ్యవసాయ గిరిజనులపై దాడిని నిరసిస్తు ఈనెల 9న చేపట్టే ఛలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జన్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సమస్యలపై మాట్లాడి పరిష్కరించే సమయం లేనందున వారి వద్దకే రాష్ట్రంలోని ఆదివారి గిరిజన రైతులు, నాయకులు మేధావులతో కలిసి వెళ్లనున్నట్లున ఆయన తెలిపారు. ఈనె 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం రోజున ఛలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు,సేవాలాల్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

✻ టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సాయిరాం

కెరమెరి,ప్రభాతవార్త

టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటి చేపట్టి సంక్షేమ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం హట్టి హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ విద్యార్థులకు ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సరైన సదుపాయాలు కల్పించకుండా విద్యార్థుల జీవితాలతో జలగాటం ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలుషిత ఆహారం వల్ల అనేక మంది విద్యార్థిని విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ట్రిపుల్‌ఐటి బాసర విద్యార్థి సంజయ్ కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలై మృతిచెందాడని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. హాస్టల్ విద్యార్థులకు అందజేసే బియ్యం నాణ్యత లేకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్‌లలో మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల నాణ్యమైన ఆహారం లభించడం లేదన్నారు. తాగునీరు లేక సన్నబియ్యం పేరుతో దొడ్డుబియ్యం ఉడికించి పెడుతున్నారని దాని వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతన్నారని అన్నారు.



# 170 మంది వీఆర్‌వోలను వివిధ శాఖలకు కేటాయింపు

- ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కేటాయింపులు జారీ
- వెంటనే విధులలో చేర్చుకోవాలని అధికారులకు ఆదేశం
- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 170 మంది వీఆర్‌వోలను వివిధ శాఖలకు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డ్రా పద్దతి ద్వారా వీఆర్‌వోలను వివిధ శాఖలకు కేటాయించారు. ప్రస్తుతం వీఆర్‌వోగా విధులు నిర్వహించే వారందరినీ వివిధ శాఖలకు బదిలీ చేస్తున్నట్లు జివో ఎంఎస్ నెం.121 ఫైనాన్స్ శాఖ, తేది 23 జులై 2022 ను ప్రభుత్వం జారీ చేసింది. జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 170 మంది వీఆర్‌వోలను వివిధ ప్రభుత్వశాఖలలో సమాన స్థాయి కలిగిన పోస్టులను గుర్తించడంతో పాటు వారందరినీ బదిలీ చేయడం జరిగిందన్నారు. ఆ శాఖలోని సమాన స్థానంలో వెంటనే చేర్చుకోవాల్సిందిగా ఆయాశాఖల అధికారులను కూడా ఆదేశించడంతో పాటు వెంటనే కేటాయించిన శాఖలో వెంటనే జాయిన్ అవ్వాలని వీఆర్‌వోలను కూడా ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారితో పాటుగా సెలవులు, సస్పెన్షన్, డిప్యూటేషన్ మరియు ఫారిన్ సర్వీసులో ఉన్నవారిని కూడా బదిలీచేయడం జరిగిందన్నారు. బదిలీచేసిన వారందరినీ వెంటనే విధులలో చేర్చుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జివి శ్యాంప్రసాద్‌లాల్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులున్నారు.

## పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహం అందించాలి





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో ఉపాధి కల్పన కోసం పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విదాలుగా ప్రభుత్వ పరంగా ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పరిశ్రమ శాఖ అదికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సహక కమిటి సమావేశం అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిఎస్ఐపాస్ కింద దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు సత్వరమే అనుమతులు మంజురు చేయాలన్నారు. టి ప్రైడ్ కింద రవాణా వాహనాల యూనిట్ మంజూరు బదులు పరిశ్రమలను స్థాపిస్తే అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే ఆస్కారం ఉన్నందున పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారిని అన్ని విదాలుగా ప్రోత్సాహం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. నర్మాల ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులో పరిశ్రమల కోసం నీటి వసతి సహా అన్ని మౌళిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. 8 మంది లబ్ధిదారులకు 47 లక్షల రాయితి నిదులు మంజూరు చేశారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి వినోద్, జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు, మలోతు సుభాష్, సెస్ ఏడి ఈ రఘుపతి పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్-8 విజయవంతం

- 28 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమం నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాల్లో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం పోలీసు మరియు టాస్క్‌ఫోర్స్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యూకేషనల్ డిపార్ట్‌మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ వివిధ డిపార్ట్‌మెంటల అధికారులతో జిల్లాలో బృందాలు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-8 కార్యక్రమాలలో జిల్లా వ్యాప్తంగా 26 మంది బాలురు, ఇద్దరు బాలికలు మొత్తం 28 మంది బాల కార్మికులను గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందన్నారు. బాలల హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు బాధ్యతాయుతంగా కృషిచేయాలని కోరారు. తరచూ బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు, డయల్ 100 లేదా స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

- డిపివో రవీదర్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని పలు సంక్షేమ హాస్టళ్లను డిపివో రవీందర్ తనిఖీ చేసి, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, అవి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారితో డిపివో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎసిపి కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఎసిపి కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఎసిపి కార్యాలయంలో ఎఫ్ఐఆర్ అబ్స్ట్రాక్ట్స్ ఇండెక్స్, సిడి ఫైల్స్, ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన రికార్డ్స్, ఇతర రికార్డ్స్‌ను పరిశీలించారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్‌లలో ఎక్కువగా నమోదుతో ఉన్నటువంటి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తుగా నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌లు నిర్వహించాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తె సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, టూటౌన్ సిఐలు శ్రీనివాస రావు, ఎస్‌డి అఫ్జలోద్దిన్, మంథని సిఐ గడిగొప్పుల సతీష్, రామగుండం సిఐ కణతల లక్ష్మినారాయణ, ఎస్ఐలున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఆడిటోరియంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, చేపట్టాల్సిన చర్యల కార్యచరణపై మేయర్ సునీల్‌రావుతో కలిసి అధికారులు, సానిటేషన్ బృందాలతో సమీక్షించారు. ఇటీవల కురిసిన బారీ వర్షాల వలన మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా జలుబు, జ్వరం, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని సానిటేషన్ బృందాలను కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని, అర్హులైనవారందరికీ బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ అందించాలన్నారు. నగర మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ వేయాలని, కూలర్స్, పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై నిధులను కేటాయించి ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసం వరకు నగరపాలక సంస్థ జవాన్‌లు, పిడి మెప్మా, కార్పోరేటర్లందరి సహకారంతో పనిచేయాలన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, దోమలు కుట్టకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలందరూ డ్రైడేను తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, పిడి మెప్మా రవీందర్ , సానిటేషన్ బృందాలు తదితరులున్నారు.

## క్షేత్ర స్థాయిలో డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి

- ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందిగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు అదేశాంచారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజవాణిలో ప్రజల నుండి పిర్యాధులను జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పారిశుద్ధ్య,నిర్వహణ పకడ్బందిగా గ్రామలలో చేపట్టాలని సూచించారు. ప్రతి మంగళ,శుక్రవారం డ్రైడే కార్యక్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు,పంచాయితి కార్యదర్శులు,అంగన్వాడి, కార్యకర్తలు,ఐకెపి మెప్మా,ఏఎన్ఎంలు కలిసి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. మురుగు నీరు ఉన్న ప్రదేశాలల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని,పాంగిగ్ మెషిన్లతో స్ప్రే చేయించాలని అన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి పెండింగ్ ఉన్న కోర్టు కేసుల వివరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మొత్తం పిర్యాదులు 44 స్వీరించారు. ఈ కార్యక్రమంలో వేమలవాడ ఆర్‌డివో లీలా అధికారులు పాల్గొన్నారు.